పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 19 ఆదివారం 19-4-2026 పేజీలు 12 వేల 5/-

## ఉత్తరాదికి దక్షిణాదికి మధ్య

# చిచ్చు పెట్టొద్దు

## అంతరాలు ఏర్పడితే నియంత్రించలేం

**మోదీ, అమిత్ షా ఎన్నాళ్లుంటారు?**

**మీ కోసం దేశాన్ని బలహీనం చేయవద్దు**

**మహిళా రిజర్వేషన్ల మీద చిత్తశుద్ధి ఉంటే**

**543 సీట్లలోనే తక్షణం అమలు చేయండి**

**దక్షిణాది సీఎంలను నేను స్వయంగా ఒప్పిస్తా**

**కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్‌గా, పార్టీ అధ్యక్షులుగా మహిళలు**

**ఢిల్లీలో విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 మీడియా టుడే**
ఉత్తరాదికీ, దక్షిణాదికీ మధ్య గోడలు కట్టవద్దని.. ఒక్కసారి అంతరాలు ఏర్పడితే వాటిని నియంత్రించడం ఎవరికీ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అందరూ ఈ దేశంలోనే ఉన్నారని, దేశ ప్రగతి కోసం అందరమూ ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 'రాజకీయాల్లో ఇవాళ మీరు పైచేయి సా?ధించి అధికారంలో ఉండవచ్చు. కానీ, ఆర్థికంగా దక్షిణాది రాష్ట్రాలదే పైచేయి అనే విషయం మరవద్దు. నియోజకవర్గాల పునర్విభజన పేరిట ఉత్తరాదిని బలోపేతం చేయాలనే ప్రయత్నం సరైనది కాదు. ఉత్తరాదికీ, దక్షిణాదికీ, చిన్న రాష్ట్రాలకు మధ్య తేడాలు ఉండటం దేశసమైక్యతకే ప్రమాదకరం. ప్రజల మధ్య అపోహలు మొదలైతే వాటిని నియంత్రించలేం. మోదీ, అమిత్ షా ఎన్నాళ్లు ఉంటారు? తమకోసం దేశాన్ని బలహీనం చేయవద్దు. అటువంటి ప్రయత్నం చేస్తే బలంగా అడ్డుకుంటాం' అని తేల్చి చెప్పారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్, పునర్విభజన బిల్లులకు.. పార్లమెంటులో విపక్షాల వ్యతిరేకతతో ఆమోదం లభించని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, శనివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యూపీ, బిహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర.. ఈ ఏడు రాష్ట్రాల్లో గెలుపుతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే మిగతా రాష్ట్రాల మాటేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వంలో అన్ని రాష్ట్రాలూ భాగస్వాములు కావాలన్నారు. దేశభక్తిలో దక్షిణాది ఎవరికీ తక్కువేం కాదని చాటి చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి దేశం ప్రధానమని, ఆ తర్వాత ప్రజలు, చివరకు పార్టీ అని.. ప్రధాని మోదీకి మాత్రం ముందు పార్టీ ప్రధానమని, తర్వాత దేశం, చివరకు ప్రజలని విమర్శించారు. అయితే, మోదీకి అన్నిటికంటే ఆయన ప్రయోజనాలే ముఖ్యమని కొందరు బీజేపీ నేతలు చెబుతుంటారని సీఎం వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్లలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, అదే ప్రాతిపదికన అసెంబ్లీలలో సీట్లు కూడా రిజర్వు చేయాలని.. సోమవారమే కొత్త చట్టం చేసి మంగళవారం నుంచి అమలు చేయాలని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. దేశం కోసం మహిళలకు సీట్లు త్యాగం చేస్తామని, స్వయంగా తన నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయించినా సమ్మతమేనని తెలిపారు. వచ్చే ఏడాది జరిగే ఉత్తరప్రదేశ్ ఎన్నికల నుంచే అమలు చేయాలని అన్నారు 1971 నుంచి 2011 వరకు జరిగిన ఏ జనాభా లెక్కలనైనా ప్రాతిపదికగా తీసుకోవచ్చని, పునర్విభజన కూడా అవసరం లేదని చెప్పారు. డాటా సిద్ధంగా ఉందని, ఆగస్టు 15 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని, తాను దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులందర్నీ ఒప్పిస్తానని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యం మహిళలకు సీట్లు కేటాయించటం కాదన్నారు. 'మహిళా కోటా పేరుతో లోక్‌సభలో సీట్లు పెంచుకుని అధిక మెజారిటీ సాధించి.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకున్న రిజర్వేషన్లను తొలగించేందుకు నరేంద్రమోదీ ప్రయత్నించారు. 2024 ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే ఈ పాటికి రాజ్యాంగాన్ని మార్చేవారు. ప్రజలు ఆ కుట్రను కనిపెట్టి ఆయనను కేవలం 240 సీట్లకే పరిమితం చేశారు. మిత్రపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మళ్లీ రాజ్యాంగాన్ని తిరగరాసేందుకు మహిళా రిజర్వేషన్ ముసుగులో ప్రయత్నించారు. కానీ ప్రజలు, విపక్షాలు ఆయనకు లోక్‌సభలో గుణపాఠం చెప్పాయి' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ది చరిత్రాత్మక

# తప్పిదం

**అహంకారంతో మహిళలకు తీరని ద్రోహం**

**ఉమ్మడి రాష్ట్రంలోగానీ, తెలంగాణలోగానీ బీసీని సీఎంను చేసిందా?: కిషన్‌రెడ్డి**

**మహిళలు రాజకీయాల్లోకి రావడం వారికిష్టం లేదు: రాంచందర్‌రావు**



**హైదరాబాద్ ఏప్రిల్ 18 మీడియా టుడే**
రాజకీయపరమైన ఆక్రోశం, అహంకారం, స్వార్థం, కక్షతోనే.. పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఆ పార్టీ దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు, దేశ మహిళలకు తీరని ద్రోహం, నష్టం చేసిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన చరిత్రాత్మక తప్పిదమని మండిపడ్డారు. ప్రధాని మోదీపై, బీజేపీపై ఉన్న ద్వేషాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దేశంలోని మహిళల మీద, దక్షిణాది మీద చూపించాయని ధ్వజమెత్తారు. శనివారం ఢిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరి సహకారం ఉంటుందనే ఆకాంక్షతో మహిళా రిజర్వేషన్ల అమలుకు బిల్లును ప్రవేశపెడితే.. కాంగ్రెస్, మిత్రపక్షాలు కుట్ర చేసి అడ్డుకున్నాయని విమర్శించారు. జనగణన పూర్తయితే చాలా సమస్యలు వస్తాయని, దక్షిణాదికి న్యాయం జరగాలన్న తపనతో మోదీ ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని తెలిపారు. కానీ, తెలంగాణకు జరిగే మేలును రేవంత్‌రెడ్డి, కేసీఆర్ అడ్డుకున్నారని ఆరోపించారు. "బీజేపీకి మహిళను అధ్యక్షురాలిని చేశారా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రాన్ని 60 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ పాలించినప్పుడు ఏనాడైనా ఓ మహిళను ముఖ్యమంత్రిని చేశారా? స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎప్పుడైనా బీసీని ఉమ్మడి ఏపీకి, తెలంగాణకు ముఖ్యమంత్రిని చేశారా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఓ కుటుంబానికి బానిసలా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. "సోనియా, రాహుల్, ప్రియాంకల ఆధిపత్యమే కొనసాగాలన్నది కాంగ్రెస్ నేతల మనస్తత్వం. సాధారణ మహిళలు రాజకీయాల్లోకి రావడం వారికి ఇష్టం లేదు" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ.. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి బీజేపీ ప్రయత్నించింది. బీజేపీ మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు దశల వారీగా జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్దకు చేరుకుని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పునర్వికకు పునర్జన్మ

**లోకేశ్ సమక్షంలో చిన్నారికి రూ.16 కోట్ల ఇంజెక్షన్**

**క్రౌడ్ ఫండింగ్ ద్వారా రూ.10 కోట్ల సమీకరణ**

**మిగిలిన రూ.6 కోట్లు అందించిన మంత్రి లోకేశ్**



**అమరావతి ఏప్రిల్ 18: మీడియా టుడే**
అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్వికకు పునర్జన్మ లభించింది. శనివారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆస్పత్రి వైద్యులు విదేశాల నుంచి తెప్పించిన రూ.16 కోట్ల ఖరీదైన ఇంజెక్షన్‌ను మంత్రి లోకేశ్ సమక్షంలో చిన్నారికి చేసి, చికిత్సను విజయవంతంగా ముగించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతోంది. జన్మించి నాలుగు నెలలైనా పాపలో పూర్తిస్థాయిలో కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అక్కడి వైద్యుల సూచనతో చిన్నారిని హైదరాబాద్‌లోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు కోట్లలో ఒకరికి సోకే అరుదైన, ప్రాణాంతకమైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకిందని, ఆమె రక్షించుకునేందుకు.. రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ మాత్రమే మార్గమని వైద్యులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో వారు ఈ ఏడాది జనవరిలో దాతల సాయం కోరారు. అదే సమయంలో 'పునర్వికను పునర్జన్మనివ్వరూ..! శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ఆ చిన్నారి కన్నవాళ్ల ఆవేదనను వెలుగులోకి తెచ్చింది. 'సేవ్ పునర్విక.. పునర్వికను కాపాడుకుందాం..!' అంటూ సోషల్ మీడియా వేదికగా లక్షల హృదయాలు స్పందించాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఫిబ్రవరి నాటికి రూ.10 కోట్లు సమకూరింది. చిన్నారి బతకాలంటే మరో రూ.6 కోట్లు కావాలి..! అప్పుడే 'అన్నయ్యగా నేనున్నాను' అంటూ మంత్రి లోకేశ్ ఆపన్నహస్తం అందించారు. పునర్విక బాధ్యత తాను తీసుకుంటానని, ఆ చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు.

# దేశ చరిత్రలో బ్లాక్‌డే!

## పార్లమెంటులో మహిళలకు అన్యాయం: చంద్రబాబు

**మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై ఆవేదన**

**నిరసన ఉద్యమానికి నిడదవోలులో శ్రీకారం**

**మండుటెండలో 2 కిలోమీటర్ల పాదయాత్ర**

**కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ద్రోహం చేశాయి**

**దీనిపై మహిళా లోకం ఒక్కటవ్వాలి**

**బిల్లు ఆమోదం వరకూ ఉద్యమం ఆగదు: సీఎం**




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 18 మీడియా టుడే**
మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 'పార్లమెంటులో మహిళలకు అన్యాయం జరిగింది. భారతదేశ చరిత్రలో బ్లాక్‌డే' అని పేర్కొన్నారు. దీనికి నిరసనగా శనివారం ఉద్యమాన్ని ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో దీనికి శ్రీకారం చుట్టారు. మహిళలతో కలిసి మండుటెండలో సుమారు 2కిలోమీటర్లు నిరసన తెలుపుతూ స్వచ్ఛాంధ్ర వేదిక వరకూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగాను, అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం మాట్లాడారు. 'మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని అందరం అనుకున్నాం. 33 శాతం మంది మహిళలను చట్టసభల్లో చూస్తామని ఆశపడ్డాం. అందరూ ముందుకొచ్చిన సమయంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళలకు ద్రోహం చేశాయి' అని ధ్వజమెత్తారు. దీనిపై మహిళా లోకం ఒక్కటవ్వాలని పిలుపిచ్చారు. మహిళలను గౌరవించడం. అన్ని రంగాల్లో వారిని ఆదరించడం భారతదేశ సంస్కృతి.. ఎక్కడైతే మహిళలను పూజిస్తారో అక్కడ దేవతలుంటారని అంటారని.. అలాంటి సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా జరిగిన ద్రోహానికి ఈ రోజు నిడదవోలులో నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. తన పర్యటన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. దేశమంతా వ్యాప్తి చేస్తామని.. బిల్లును ఆమోదించేదాకా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు సాధించే వరకూ ఆడబిడ్డలకు అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. "కాంగ్రెస్.. మహిళలకు అన్యాయం చేసే పార్టీ. ఎప్పుడూ పట్టించుకోని పార్టీ అని చరిత్ర స్పష్టంగా చెబుతోంది. ఆ పార్టీ, దాని మిత్రపక్షాలు అనుకుంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేది. ఎందుకు పాస్ చేయలేదని ఈ సభ ద్వారా ఆ పార్టీలను నిలదీస్తున్నాను. ఈ సమస్య ఇప్పటిది కాదు. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉండగా యునైటెడ్ ఫ్రంట్‌కు నేను కన్వీనర్‌గా ఉన్నా. ఆ రోజుల్లో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రయత్నించగా కాంగ్రెస్ సపోర్టు చేసింది. కానీ యునైటెడ్ ఫ్రంట్ ఒప్పుకోలేదు. దీంతో విత్‌డ్రా చేసుకున్నాం. 1998, 99, 2002, 2003ల్లో నాలుగు సార్లు బిల్లు తీసుకొచ్చాం. రాజ్యాంగ సవరణ అవసరం. 2/3 మెజారిటీ కావాలి. ప్రతిసారీ బిల్లు పాస్ కాకుండా కాంగ్రెస్ అడ్డుపడింది. 2010 యూపీఏ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. చిత్తశుద్ధి ఉంటే దానిని లోక్‌సభకు ఎందుకు తీసుకురాలేదు? ఆరోజు రాజ్యసభలో ఈ బిల్లును బీజేపీ సమర్థించింది. కానీ కాంగ్రెస్ ద్రోహం చేసింది. 2023లో మోదీ మహిళా రిజర్వేషను బిల్లు తీసుకొచ్చారు. అప్పుడు అందరూ సహకరించారు. 2026లో జనగణన జరగాలి. అటుపై పునర్విభజన చేపట్టాలి. ఆ తర్వాత రిజర్వేషన్ బిల్లుతో ముందుకు పోవాలని నిర్ణయించారు. జనగణన ఇప్పుడే ప్రారంభమైంది.

# 9 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ



**హైదరాబాద్, ఏప్రిల్ 18 మీడియా టుడే**
రాష్ట్రంలోని అదనపు ఎస్పీ స్థాయి 9 మంది ఐపీఎస్ అధికారులను సర్కారు బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు శనివారం రాత్రి ఉత్తర్వులను జారీ చేశారు. ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్.చిత్తరంజన్‌ను అదే జిల్లాలో అదనపు ఎస్పీ(అడ్మిన్)గా నియమించారు. కామారెడ్డి ఏఎస్పీ బొక్కా చైతన్యరెడ్డిని సంగారెడ్డి అదనపు ఎస్పీగా, జనగామ ఏఎస్పీ పందిరి చేతన్ నితిన్‌ను జగిత్యాల ఏఎస్పీగా బదిలీ చేశారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌ను మెదక్ ఏఎస్పీగా, వరంగల్ ఏఎస్పీ నగ్రాలె శుభమ్ ప్రకాశ్‌ను నిజామాబాద్ అదనపు డీసీపీగా, భైంసా అదనపు ఎస్పీ రాజేశ్ మీనాను వనపర్తి ఏఎస్పీగా నియమించారు. అలాగే ఆదిలాబాద్ ఏఎస్పీ పి.మౌనికను ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)గా, నిర్మల్ ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్‌ను భైంసా ఏఎస్పీ(ఎస్‌డీపీఓ))గా, వేములవాడ ఏఎస్పీ రుత్విక్‌సాయిని ఉట్నూర్ ఏఎస్పీ(ఎస్‌డీపీఓ)గా బదిలీ చేశారు.



## మహిళలూ క్షమించండి

**బిల్లు వీగినంత మాత్రాన ఓడినట్టు కాదు: మోదీ**

**కోటాకు అడ్డంకులన్నీ తొలగిస్తామని హామీ**

**జాతిని ఉద్దేశించి 30 నిమిషాల ప్రసంగం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: మీడియా టుడే**
భారత నారీ శక్తిని ఎదగనీయకుండా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ప్రతిపక్షాలు కుటిల రాజకీయాలతో దేశ మహిళల కలలను కల్లలు చేశాయని మండిపడ్డారు. వారి తీరుపట్ల భారత మహిళలకు తాను క్షమాపణ చెబుతున్నట్టు పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోయిన నేపథ్యంలో మోదీ శనివారం జాతినుద్దేశించి 30 నిమిషాల పాటు ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ క్రమంలో కాంగట?స్రతోపాటు టీఎంసీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీల పేర్లను ప్రస్తావిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. "కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళల శక్తిని తక్కువగా అంచనా వేశాయి. మహిళలు దేనినైనా మర్చిపోవచ్చు. కానీ తమకు జరిగిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. వారు అన్నీ గమనిస్తున్నారు. కచ్చితంగా శిక్షిస్తారు. ఎప్పుడైనా ఈ నేతలు వారికి కనిపించినప్పుడు మహిళల రిజర్వేషన్ ఆశలను నాశనం చేసినవారు వీరేనని.. పార్లమెంటులో ఆనందంతో బల్లలు చరిచారని గుర్తు చేసుకుంటారు" అని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, టీఎంసీ ఎప్పుడూ ఏదో ఒక సాంకేతిక కారణాన్ని అడ్డుపెట్టుకుని మహిళల హక్కులను దోచుకుంటూ వస్తున్నాయని మండిపడ్డారు. మహిళా శక్తి బలోపేతమైతే ఎక్కడ వారి వారసత్వ రాజకీయాలకు, నాయకత్వానికి ముప్పు వస్తుందోననేదే వారి భయమని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రమైనా, పెద్ద రాష్ట్రమైనా సరే.. ప్రతి రాష్ట్రానికి 50శాతం పార్లమెంటు సీట్లను ఇవ్వడానికి సిద్ధమయ్యామని మోదీ చెప్పారు. "మహిళా బిల్లు, డీలిమిటేషన్‌కు సంబంధించి గొప్పతనాన్ని కూడా ప్రతిపక్షానికి ఇవ్వడానికి సిద్ధమని చెప్పాం. అయినా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మొత్తం దేశం చూస్తుండగానే.. మా నిజాయతీ ప్రయత్నాన్ని భ్రూణ హత్య చేశాయి.

# మహిళల హక్కులకు కాంగ్రెస్ అడ్డంకి

## - బీజేపీ ఆరోపణలు



**వరంగల్,జిల్లా బ్యూరో ఏప్రిల్ 18, మీడియా టుడే.**

దేశంలోని మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ప్రదర్శించిన వైఖరిని బీజేపీ జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లును ముందుకు తీసుకువచ్చిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించడం దేశ ప్రజల ముందుకు వచ్చిన నిజం అని ఆయన అన్నారు. మహిళా సాధికారతపై మాటలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ, అసలు పరీక్ష వచ్చినప్పుడు మహిళల హక్కులను అడ్డుకోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, గతంలోనే ఈ బిల్లును అమలు చేసేదని ప్రశ్నించారు.పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన ద్వంద్వ వైఖరిని బయటపెట్టిందని ఆరోపించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక అవకాశాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని అన్నారు.ఇక బీజేపీ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా అదే దిశలో ఒక కీలక అడుగు అని ఆయన పేర్కొన్నారు.దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీ వైఖరిని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన నిర్ణయం తీసుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల సాధికారత కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, మహిళల భాగస్వామ్యం పెరగడం దేశ అభివృద్ధికి అవసరమని ఆబోతు రాజు యాదవ్ స్పష్టం చేశారు.

# సేవ చేసిన గోమాతకు దిక్కులేని చావు

**- మానవత్వం ఎక్కడికి పోయింది - ఇది కేవలం ఒక ఆవు కథ కాదు ఇది మన మానవత్వానికి పరీక్ష**

**నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, ఊటుకూరు గ్రామంలో జరిగిన ఈ ఘటన**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 18:**

తన జీవితం ఉన్నన్నాళ్లు... మనిషి కోసం పనిచేసింది... పొలంలో కష్టం చేసింది... పాలు ఇచ్చింది... తన యజమానికి ఆదారం అయింది... అలాంటి గోమాతకు చివరికి దక్కింది ఏమిటి కడుపునిండా నీళ్ల కూడా ఇవ్వని నిర్లక్ష్యం... ఆకలితో అలమటించే జీవితం... చివరికి బురదలో కూరుకుపోయి, సహాయం లేకుండా చావు!.నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, ఊటుకూరు గ్రామంలో జరిగిన ఈ ఘటన మనిషి అనే పదానికే మచ్చ.కప్పల యాదయ్య (తండ్రి వీరయ్య )అనే వ్యక్తి... తన వద్ద ఉన్న రెండు ఆవులను కనీసం జీవులుగా కూడా చూడలేదు. బక్కగా బొక్కలు తేలిన శరీరంతో... ఆకలితో వాడిపోయిన ఆ గోమాతలు చూస్తేనే హృదయం కరిగిపోవాలి. కానీ అతనికి మాత్రం అది కనిపించలేదు.ఒక ఆవు నీటి కోసం తన పాత బావి గుంటలోకి దిగింది... కానీ అది బయటకు రాలేక బురదలో చిక్కుకుంది. బయట ఉన్న తన లేగదూడ... "అమ్మా... అమ్మా..." అంటూ అరుస్తూ ఉండగా... ఆ దృశ్యం చూసి కదిలిపోవాల్సిన యజమాని... ఏమి చేశాడుఎలాంటి సహాయం చేయకుండా... అలాగే వదిలేసి వెళ్లిపోయాడు !మరుసటి రోజు వచ్చి చూసేసరికి... ఆ గోమాత ప్రాణాలు కోల్పోయింది. చనిపోయిన తర్వాత కూడా కనీసం దహన సంస్కారం చేయకుండా... అలాగే వదిలేయడం అంటే... అది కేవలం నిర్లక్ష్యం కాదు... అది క్రూరత్వానికి పరాకాష్ట.ఇది కేవలం ఒక సంఘటన కాదు... ఇది మానవత్వం మట్టిపాలు అవుతున్న దారుణం.(ఇలాంటి చర్యలు భారతదేశంలో చట్టపరంగా తీవ్రమైన నేరాలు: Prevention of Cruelty to Animals Act, 1960 ప్రకారంజంతువులను ఆకలితో, దాహంతో వేదింపజేయడం, సంరక్షణ చేయక పోవడం, బాధకు గురిచేయడం నేరం.శిక్ష: జరిమానా నుంచి జైలుశిక్ష వరకు పడుతుంది. Indian Penal Code Section 429 ప్రకారం గోమాత వంటి పశువులను చంపడం లేదా చావుకు కారణం కావడంశిక్ష: 5 సంవత్స రాల వరకు జైలుశిక్ష, జరిమానా లేదా రెండూ. Animal Welfare Board of India మార్గదర్శకాల ప్రకారంపశు వులకు తగిన ఆహారం, నీరు, సంరక్షణ ఇవ్వడం యజమాని బాధ్యత. నిర్లక్ష్యం కూడా నేరంగా పరిగణిం చబడుతుంది. ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందిఒక జీవి... తన జీవితమంతా మనిషికి సేవ చేస్తే...చివరికి ఇలా చావుకి వదిలేయడం మన సమాజం అంగీకరిస్తుందా కడుపునిండా తిండి పెట్టలేకపోతే...కనీసం ప్రాణం కాపాడలేకపోతే...అలాంటి వారికి జంతువులను పెంచే హక్కు ఉందా? ఈ దుర్ఘటనను అధికారులు తక్షణమే సందర్శించి...వెంటనే...కప్పల యాదయ్య పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.గో సంరక్షణ చట్టాల ప్రకారం కఠిన శిక్ష విధించాలి.గ్రామంలో పశు వుల సంక్షేమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.గోమాతలు మాటలాడలేవు... కానీ వాటి నొప్పి వినిపించాలి. మనం మౌనం వహిస్తే... ఇలాంటి దారుణాలు మరింత పెరుగుతాయి.

# నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్'

**558 షాపులపై పోలీసుల దాడులు - 5 వేల మంది సిబ్బందితో స్పెషల్ డ్రైవ్**

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 18:**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును చిదిమేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం శనివారం నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో భారీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. విద్యాసంస్థల పరిసరాలను వ్యసన రహితంగా తీర్చిదిద్ది, చిన్నారులు పెడదోవ పట్టకుండా చూడాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక సోదాలు చేపట్టింది.శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం.. పొగాకులోని నికోటిన్‌కు అలవాటు పడటం అనేది మాదకద్రవ్యాల ఊబిలోకి వెళ్లేందుకు మొదటి మెట్టుగా మారుతోంది. విద్యాసంస్థల సమీపంలో లభించే పొగాకు ఉత్పత్తుల వల్ల విద్యార్థులు క్రమంగా ఆల్కహాల్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉంది. ఈ అలవాట్లు చివరకు వారిని చిన్నపాటి నేరాల నుంచి తీవ్రమైన నేరాల వైపు పురికొల్పి, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయి. ఈ విషవలయాన్ని ప్రాథమిక దశలోనే తుంచివేసేందుకు పోలీసులు ఈ కఠిన చర్యలకు ఉపక్రమించారు.సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (COTPA) 2003 సెక్షన్ 6(ఏ) ప్రకారం విద్యాసంస్థలకు 100 గజాల లోపు పొగాకు విక్రయాలు పూర్తిగా నిషిద్ధం. అలాగే, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం జువైనల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 77 ప్రకారం శిక్షార్హమైన నేరం. ఈ చట్టాల అమలును పక్కాగా పర్యవేక్షిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారి నేతృత్వంలో శనివారం సుమారు 5 వేల మంది సిబ్బంది విద్యా సంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 558 షాపుల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ డ్రైవ్ లో టాస్క్ ఫోర్స్, స్పెషల్ టీమ్స్, హెచ్-న్యూ, రిజర్వ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.సీపీ సజ్జనర్, ఐపీఎస్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. చిరాగ్ అలీ లేన్, రెడ్ హిల్స్, మెహదీపట్నం, మల్లెపల్లి ప్రియా టాకీస్ జంక్షన్, గోశామహాల్ వంటి రద్దీ ప్రాంతాల్లోని విద్యాసంస్థల సమీపంలో ఉన్న దుకాణాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమించి విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నిర్వాహకులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.గోషామహల్‌లోని ఎంజే బ్రిడ్జి వద్ద సీపీ గారు మీడియాతో మాట్లాడుతూ.. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తూ వారి భవిష్యత్తుతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టిన డెకాయ్ ఆపరేషన్‌లో పలు దుకాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ చిన్నపిల్లలకు పొగాకు ఉత్పత్తులను అమ్ముతున్నట్లు ఆధారాలతో సహా తేలిందని వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఇలాంటి విక్రయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ తరహా నేరాలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచేందుకు వీలుగా 'హెచ్-న్యూ' విభాగంలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పెనుముప్పును అరికట్టడం కేవలం పోలీసుల బాధ్యతే కాదని, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సైతం సామాజిక బాధ్యతగా స్పందించాలని కోరారు. విద్యాసంస్థల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. పిల్లల ప్రవర్తన, వారి స్నేహితులు, పాఠశాల ముగిసిన తర్వాత వారి కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. విద్యాసంస్థల సమీపంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా హెచ్-న్యూ ఫోన్ నంబర్ 8712661601కు సమాచారం అందించాలని సూచించారు.

# ట్రాక్ మిషన్ బ్యాటరీలు చోరీ

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 18)**

మండలంలోని పరెడ్డిగూడెం గ్రామ శివారులో ట్రాక్ మిషన్‌ల బ్యాటరీలు చోరీకి గురైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. మెగా కన్స్ట్రక్షన్స్, ఎం.వి.ఆర్ కన్స్ట్రక్షన్ ద్వారా ఎల్-9 సాగర్ కెనాల్ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అక్కడ నిలిపి ఉంచిన 70 ట్రాక్ మిషన్, 110 ట్రాక్ మిషన్‌లలోని బ్యాటరీలను దొంగలించారు.ఉదయం పనుల కోసం వచ్చిన సిబ్బంది మిషన్‌లలో బ్యాటరీలు కనిపించకపోవడంతో యాజమాన్యానికి సమాచారం అందించారు. ఈ ఘటనపై ఎంవీఆర్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# చెట్టుకు ఊరి వేసుకొని యూవకుడి మృతి



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 18)**

పెన్‌పహాడ్ మండలం అనంతారం ఎక్స్ రోడ్ వద్ద చెట్టుకు ఉరివే సుకొని యువకుడు ఆత్మహత్య సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం ఎక్స్ రోడ్ వద్ద శనివారం విషాద ఘటన చోటు చేసుకుంది. చెట్టుకు ఉరివేసుకొనిఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు మృతుడు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ గా గుర్తింపు సమాచారం అందుకున్న పోలీసులు ఘట నాస్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సూర్యపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు యువకుడు ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ ప్రజల దహర్తి తీర్చేందుకు బోరింగ్ మరమతులు



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 18)**

గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో 5వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పెండెం లింగయ్య ఇంటి సమీపంలో ఉన్న బోరింగ్ కొంతకాలంగా పనిచేయకపోవడంతో, సర్పంచ్ చెన్నగాని సాంబయ్య వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యుడు గండు యల్లయ్య, పాల్గొని పనులను పర్యవేక్షించారు.బోరింగ్ మరమ్మతులతో స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తొలగినట్లు గ్రామస్తులు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్‌పై కేంద్ర ప్రభుత్వ రాజకీయ ఎత్తుగడలు బహిర్గతం: వంగల రాగసుధ





**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18, మీడియా టుడే.**

131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఆ×ఖీణఔ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ స్వాగతిస్తూ, దీనిని ప్రజాస్వామ్య శక్తుల విజయంగా అభివర్ణించారు. నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో ఆ×ఖీణఔ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యురాలు జన్ను విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగల రాగసుధ మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వాస్తవానికి మహిళల సాధికారత కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం రూపొందించబడిందని విమర్శించారు .ముఖ్యంగా ఈ బిల్లును డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా మహిళల హక్కుల అమలులో అనవసరమైన ఆలస్యం సృష్టించబడిందని ఆమె పేర్కొన్నారు. బిల్లు వీగిపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి బహిర్గతమైందని, మహిళల పేరుతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడలు వెలుగులోకి వచ్చాయని అన్నారు.దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న హింస, అసమానతలు, ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో మహిళలకు తక్షణ రాజకీయ ప్రతినిధిత్వం అవసరమని ఆమె అభిప్రాయ పడ్డారు. అయితే కేంద్ర ప్రభుత్వంవాగ్దానాలకే పరిమితమై అమలు విషయంలో విఫలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల అవమానకర విధానాలను విరమించి, ఎటువంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డీలిమిటేషన్ వంటి ప్రక్రియలతో మహిళా హక్కులను అనుసంధానం చేయకూడదని, మహిళల సాధికారత కోసం స్పష్టమైన కాలపరిమితి గలకార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు .మహిళల పేరుతో రాజకీయ లాభాలు పొందే ప్రయత్నాలను దేశ మహిళలు తిరస్కరిస్తారని హెచ్చరిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆ×ఖీణఔ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి ఆందోళనలు, పోరాటాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మైదం పద్మ, గణిపాక బిందు, బెజ్జంకి పుష్ప, కాకి కోమల, పిట్టల పద్మ, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిలో పదవులు పొందిన మున్నూరు కాపు వారికి పొదిల రవికుమార్ చే ఘన సన్మానం

**డిసిసిలో సముచిత స్థానం కల్పించిన**

**అగ్రనాయకత్వానికి ధన్యవాదములు తెలిపిన మున్నూరు కాపు పటేల్స్ సంఘం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి , తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి , రాష్ట్ర వ్యవసాయ శాఖా మశీత్రి తుమ్మల నాగేశ్వరరావు కి , రాష్ట్ర రెవిన్యూ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి కి , రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌కి , డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కి , రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం నాయకులు పొదిల రవి కుమార్ మున్నూరు కాపు ల కు డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ సెక్రటరీ పదవులు ఇచ్చినందుకు గాను వారికి ధన్యవాదములు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది . అదేవిధంగా పదవులు వచ్చిన వారికి పొదిల రవి కుమార్ వారి నివాసం లో వారికీ స్వీట్స్ తినిపించి శాలువాల తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో పదవులు వచ్చినవారు సన్మాన గ్రహీత లు ఖమ్మం కార్పొరేషన్ సెక్రటరీ లు సముద్రాల శ్రీనివాస్ , కోనేటి నారాయణ , సంపటం నరసింహరావు , గంగిశెట్టి శ్రీనివాస్ , నాగిశెట్టి రాధాకృష్ణ , అర్వపల్లి శివ తదితరులు ఉన్నారు . వారి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మున్నూరు కాపు పటేల్స్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు , మడూరి పూర్ణ , తిరుమలశెట్టి జయ ప్రకాష్ , చౌడం నరసింహరావు , జి వి వి ఎల్ నరసింహరావు , బొమ్మిశెట్టి రమేష్ , వాకాటి రమేష్ , హరికా నాయుడు , సి హెచ్ . విప్లవ్ కుమార్ పటేల్ , వెంకట్ నాయుడు , దొడ్డా రామారావు తదితరులు ఉన్నారు

## గద్వాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబర్‌గా ఆలూరు బిలకంటి రాము

**మీడియా టుడే జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రిల్ 18**



గద్వాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తున్న శాసనసభ్యులు ప్రియతమ నాయకులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,అల్లంపూర్ ఆర్యవైశ్య సత్రం ఉపాధ్యక్షులు,సీడ్ ఆర్గనైజర్ ఆలూరు బిలకంటి రాము కు గద్వాల హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీలో మెంబర్ గా స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆర్య వైశ్యులకు నామినేటెడ్ పోస్టులలో సముచిత స్థానం కల్పిస్తూ అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు తనపై నమ్మకంతో జనరల్ ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబర్గా అవకాశం కల్పించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారుఅదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా, పట్టణ వివిధ మండలాలకు చెందిన ఆర్యవైశ్య కమిటీలు నాయకులు ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు డెవలప్మెంట్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన ఆలూరు బిలకంటి రాము కు అభినందనలు తెలియజేసిన మిత్రులకు ,శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్య వాదములు తెలిపారు

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా**

**బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం**

**చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 18**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో శనివారం జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమానికిసంబంధించినకరపత్రాలను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం కూడా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మల్దకల్ డ్పి హెచ్ఎస్ పీఎం శ్రీ పాఠశాలగా గుర్తింపు పొందినందున ఇక్కడ ప్రవేశాలు పొందే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డులపై స్పష్టత ఇవ్వాలి

**- ఆందోళనలో ప్రజలు -జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 74 34 కార్డులు తొలగించే అవకాశం**

**- జగిత్యాల పట్టణ పరిధిలోనే దాదాపు పదివేల కార్డులు తొలగించే అవకాశం**

**- ఆహారభద్రత కార్డు కేవలం రేషన్ సరుకుల కొరకు మాత్రమే కాదు**

**- ఆరోగ్యశ్రీ వంటి ప్రాణాధార పథకాలకు కీలకం-ప్రస్తుత పరిస్థితులలో సామాన్యులు కూడా ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తున్నారు**

**- ఎలాంటి రుణం పొందాలన్నా ఐటీ రిటర్న్స్ తప్పనిసరి - ఇలాంటి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి**

**- అనాలోచిత నిర్ణయాలతో అభాసుపాలు - ఇది ఒక రకంగా పేదల హక్కులను కాలరాయడమే**

**- ప్రభుత్వం వెంటనే ప్రజలలో నెలకొన్న భయాందోళనలో తొలగించాలి**





**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 18**
రాష్ట్ర ప్రభుత్వం ఆదాయపన్ను రిటర్న్లు దాఖలు చేస్తున్నారనే ఒకే కారణంతో ఆహార భద్రత కార్డులను భారీ ఎత్తున తొలగించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం, భయాందోళనలకు కారణమైంది. పేదల జీవనాధారంగా నిలిచిన ఈ కార్డులను ఎలాంటి క్షేత్రస్థాయి విచారణ లేకుండా రద్దు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యం మాత్రమే కాకుండా పేదలపై నేరుగా దాడి చేసినట్టేనని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలు ఒక్కసారిగా తమకు ఉన్న భరోసా కోల్పోతున్నామని టెన్షన్‌కు గురవుతున్నాయి. “ఇక రేషన్ ఎలా వస్తుంది?”, “ఆరోగ్యశ్రీ లేకపోతే అనారోగ్యం వస్తే ఎక్కడికి వెళ్లాం?”, “పిల్లల భవిష్యత్తు ఏమవుతుంది?” వంటి ప్రశ్నలు ప్రజలను వెంటాడుతున్నాయి. జగిత్యాల జిల్లాలో ఈ పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. జిల్లాలో మొత్తం 7434 ఆహార భద్రత కార్డులను తొలగించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించగా, అందులో 2113 కార్డులు అర్బన్ ప్రాంతాలకు సంబంధిం చినవిగా గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు ఇంటింటా సర్వేలు నిర్వహిస్తుండటంతో ప్రజల్లో భయం మరింత పెరిగింది. ఎప్పుడు తమ కార్డు రద్దవుతుందో తెలియని అనిశ్చితి ప్రతి ఇంటిని కలవరపెడుతోంది.ఇప్పటికే జగిత్యాల పట్టణంలోనే దాదాపు 10 వేల కార్డులు తొలగించబడినట్లు సమాచారం రావడం ప్రజలను మరింత షాక్‌కు గురిచేస్తోంది. ఈ చర్యల వల్ల నిజంగా అర్హులైన పేద కుటుంబాలు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి పూర్తిగా దూరమవుతున్నాయి.ఆహార భద్రత కార్డు అనేది కేవలం రేషన్ సరుకుల కోసం మాత్రమే కాదు. ఇది ఆరోగ్యశ్రీ వంటి ప్రాణాధార వైద్య పథకాల లబ్ధికి కూడా కీలకం. అలాంటి కార్డును తొలగించడం అంటే పేద కుటుంబాన్ని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బలహీన స్థితిలోకి నెట్టడం వంటిదని ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితుల్లో ఆదాయపన్ను రిటర్న్లు దాఖలు చేయడం అనేది సామాన్య ప్రజలకు కూడా తప్పనిసరిగా మారింది. గృహ నిర్మాణ రుణాలు పొందాలంటే, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ద్వారా వాహనాలు కొనాలంటే, విదేశాల్లో చదువుకోవాలంటే, చిన్న వ్యాపారాల కోసం రుణాలు తీసుకోవాలంటే ప్రతి సందర్భంలో కూడా ×ు రిటర్న్లు అవసరం అవుతున్నాయి.చిన్న పండ్ల వ్యాపారులు, కూరగాయల విక్రేతలు, దుకాణాలను అద్దెకిచ్చే వారు, చిన్న వ్యాపారులు ఇలా ఎవరికైనా తమ ఆదాయంపై నిర్దిష్టంగా పన్ను చెల్లించడం తప్పనిసరి అవుతోంది. అదే విధంగా నెలకు రూ.20,000 వరకు జీతం పొందే ప్రైవేట్ ఉద్యోగులనుండి కూడా సంస్థలు రిటర్న్లు దాఖలు చేయిస్తున్నాయి. ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసి వంటి సంస్థలలో పాలసీలు, రుణాలు, పెట్టుబడుల విషయంలో కూడా ఆదాయపన్ను రిటర్న్లు తప్పనిసరి అవుతున్నాయి.ఇలాంటి వాస్తవాలను పూర్తిగా పక్కనపెట్టి, ఆదాయపన్ను రిటర్న్లు దాఖలు చేశారనే కారణంతోనే ఆహార భద్రత కార్డులను తొలగించడం పూర్తిగా అన్యాయం, అనాలోచిత నిర్ణయం అని ప్రజలు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో అసలు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి ఏమిటి అనే దానిపై ఎలాంటి పరిశీలన లేకుండా తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ఇక అధికారులు సర్వేలు పేరుతో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తుండటం కూడా ప్రజల్లో భయాన్ని మరింత పెంచుతోంది. “ఎప్పుడైనా మా కార్డు రద్దు అవుతుందా?” అనే ఆందోళనతో ప్రజలు రాత్రిళ్లు కూడా నిద్రపట్టని పరిస్థితి నెలకొంది. రేషన్ దుకాణాలు, మీ సేవ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా చేరి తమ కార్డు పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.ప్రభుత్వం ఈ చర్యలను వెంటనే నిలిపివేయకపోతే పరిస్థితి అదుపు తప్పే అవకాశాలు ఉన్నాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు. పేదల హక్కులను కాలరాస్తూ తీసుకుంటున్న ఈ నిర్ణయాలపై ఇప్పటికే అసహనం వ్యక్తమవుతుండగా, త్వరలోనే పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చెలరేగే సూచనలు కనిపిస్తున్నాయి.

**ప్రజల గట్టిప్రకటన ఇక మౌనం కాదు:**
ఆహార భద్రత కార్డుల తొలగింపును వెంటనే నిలిపివేయాలని, ఇప్పటికే తొలగించిన కార్డులను తక్షణమే పునరుద్ధరించాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. సరైన విచారణ లేకుండా పేదలను లక్ష్యంగా చేసుకుని తీసుకుంటున్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు.ప్రభుత్వం ప్రజల సహనాన్ని పరీక్షించకూడదని, పేదల హక్కులపై దాడి చేస్తే దానికి తగిన ప్రతిస్పందన తప్పదని హెచ్చరిస్తున్నారు. అధికారులు కూడా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని అన్యాయ నిర్ణయాలను అమలు చేయకుండా ఉండాలని ప్రజలు సూచిస్తున్నారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల భయాందోళనలను తొలగించాలి. లేకపోతే ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా భారీ ప్రజా ఉద్యమంగా మారి, ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు తలెత్తించే అవకాశ ముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుతం ప్రజల్లో నెలకొన్న టెన్షన్, ఆగ్రహం, అనిశ్చితి కలిపి ఒక పెద్ద సంక్షోభానికి సంకేతాలు ఇస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ వివాదాస్పద నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని జగిత్యాల ప్రజలు గట్టిగా డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు .

## కన్నీటి గాథ పసిప్రాయంలోనే బాతుల కాపరిగా చిన్నారి

**ఆటల వయసులో ఆవేదన చిన్నారి జీవితంలో భారమైన బాధ్యతలు**

**వీడియో వైరల్‌తో వెలుగులోకి వచ్చిన వాస్తవం - చిన్నారి కన్నీటి కథపై అధికారుల చర్యలు ప్రారంభం**



**అనంతగిరి ఏప్రిల్ 18(మీడియా టుడే)–:**
ఆడుకోవాల్సిన వయసులోనే కష్టాల బాట పట్టాల్సి వచ్చిన ఏడేళ్ల చిన్నారి సుబ్బులు పరిస్థితి హృదయ విదారకం. ఇతర పిల్లల మాదిరిగా పాఠశాలకు వెళ్లి ఆటపాటలతో గడపాల్సిన ఈ వయసులో, ఆమె బాతులను కాపాడుతూ జీవనం సాగించడం కలచివేస్తోంది.తనను బలవంతంగా పనిలో పెట్టారని, మాట వినకపోతే కొడుతున్నారని చిన్నారి కన్నీటి గాథను వెల్లడించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్నారి మాటలు, భయంతో చెబుతున్న పరిస్థితి చూసిన ప్రతి ఒక్కరినీ కదిలించాయి.ఈ ఘటన అనంతగిరి మండలం పాలవరం గ్రామ శివారులో చోటుచేసుకుంది. వీడియో వైరల్ కావడంతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు చిన్నారిని రక్షించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.అనంతరం చిన్నారిని సూర్యాపేట చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు అప్పగించారు. ఆమె ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. చిన్నారి పరిస్థితిపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## .!!రామంతాపూర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు!!

**మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నందుకు మహిళలు ఆగ్రహం**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 18:**
నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ బిల్లు) అమలు సంబంధించి దేశ జనాభాలో దాదాపు 50% మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అడ్డుకోవడం ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్లు నిరాకరించాయి, దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే “నారీ శక్తిని” అవమానిస్తూ చట్టసభల్లో మహిళలకు ప్రాతినిత్యం కల్పించే చారిత్రాత్మక అడుగును కాంగ్రెస్ అడ్డుకుందని, మహిళలకు చేసిన ద్రోహం నిరాకరిస్తూ, ఈరోజు రామంతాపూర్ మెయిన్ రోడ్ లో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తాగారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్, వల్లపు జగన్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, కొంపల్లి ఉపేందర్, ఊర నగేష్ గుప్తా, దర్శనల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, పెరక బద్రీనాథ్, తమ్మలి రవి, భారత్, కల్మకల లింగం, సురేష్ శర్మ, గుండె ముఖేష్, వెంపటి రామ్ రాజ్,మరియు మహిళా నాయకురాలు బండి పద్మ, అంబాటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ, సువర్ణ షిండే, కొండేరు స్రవంతి, ఉమాదేవి, జలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 18:**
రాయికల్ మండలం బోర్నపల్లి గోదావరిపై ఉన్న బ్రిడ్జి మీద... మెయిన్ రోడ్డు మీద మొక్కజొన్న కంకులు, మక్కలు, వడ్లు ఇతర ఏ పంట అయినా రోడ్లమీద ఆరబోయొద్దని రాయికల్ ఏఎస్సై రామన్న, ఆర్అండ్ బి ఏఈ సంజయ్ లు శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూమేష్, నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు, పాదం రాజు, రైతులు మల్యాల కిరణ్, కొత్త భూమేష్, తేజ, కొత్త రాహుల్, రామారావు, వాలే కృష్ణ, నాందేవ్ మల్లేశం, లక్ష్మయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం ,ఏప్రిల్ 19, 2026

# చైత్రమాస అమావాస్య సందర్భంగా

**కాలభైరవ ఆలయంలో విశేష పూజలు**

**- పంచామృత అభిషేకం, అష్ట భైరవ హోమాలతో ఆధ్యాత్మిక వాతావరణం**

**- అన్నప్రసాద వితరణలో భక్తుల భారీ పాల్గొనడం**



**ఉప్పల్, ఏప్రిల్ 17 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో స్వయంభూగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో చైత్రమాస అమావాస్య సందర్భంగా శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 6:05 నుంచి 7:10 గంటల వరకు పంచామృత మహా అభిషేకం నిర్వహించగా, అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం 8:00 గంటలకు గణపతి, నవగ్రహ, ప్రత్యంగిరా, వారాహి, అష్ట భైరవ హోమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. మధ్యాహ్నం 12:00 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గుమ్మడికాయ, కాకర, కంద, నిమ్మకాయ, నారికేళాలతో ప్రత్యేక పూజలు, దీపారాధనలు చేశారు. హోమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదాలు అందజేశారు. గోత్రనామాలు నమోదు చేసుకున్న భక్తులకు ఆలయ పూజారులు అర్చనలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు కాలభైరవ స్వామి దివ్య ఆశీస్సులు అందిం చారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి

**వేముల మారయ్య - తార్నాకలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు నిర్వహణ**

**- హామీలు అమలు చేయకపోతే మళ్లీ పోరాటం తప్పదని హెచ్చరిక**



**ఉప్పల్ ఏప్రిల్ 18 (మీడియా టుడే):** తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు వేముల మారయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు నెలవారీ గౌరవ వేతనం, అర్హులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం, అమరుల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, గాయపడిన వారికి పరిహారం మరియు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్యా అవకాశాలు, గుర్తింపు కార్డులు, నివాస స్థలాల కేటాయింపు, పెన్షన్ సౌకర్యాలు అందిస్తామని ప్రకటించిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని గుర్తు చేశారు. ఈ హామీల అమలులో ఆలస్యం కొనసాగితే ఉద్యమకారులు మళ్లీ ఐక్యంగా పోరాటం చేపట్టాల్సి వస్తుందని వేముల మారయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్ మోహన్ నేతృత్వంలో దళిత రత్నుల ఘన సన్మానం

**- నాచారం వేదికగా సామాజిక సేవకులకు గౌరవ కిరీటం**

**నాచారం సభలో సేవా స్ఫూర్తికి శిరోమానులు - భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు**

**దళిత రత్నుల సేవలకు ఘన గౌరవం - సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన పురస్కార గ్రహీతలు**

**ఉప్పల్, ఏప్రిల్ 18 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నాచారం లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కొరిపాక అంజి మాదిగ, జర్నలిస్టులు ఇడపాక సురేష్, ఎల్ల సంతోష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్, విజయ్, కార్మిక సంఘ నాయకులు రమేష్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్.ఆర్. మోహన్ సమర్థవంతంగా నిర్వహించగా, వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి. కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మహేష్ యాదవ్, మామిడాల రాజిరెడ్డి, బాలరాజు, గద్ద క్రాంతి కిషోర్, శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెపల్లి నరేష్, చిలక నరేష్, సేవాదళ్ నాయకులు ఎండి ఫస్యుద్దీన్, మహిళా నాయకురాలు పూర్ణిమ, యువ నాయకులు మునీర్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజానికి మార్గదర్శకులని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని



పిలుపునిచ్చారు. ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతల సేవలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయని ప్రశంసించారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ అవార్డులు దళిత సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని, విద్య, ఐక్యత ద్వారా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను మోపిందని, సమాజ సేవలో మరింత కృషి చేస్తామని తెలిపారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయాలను జీవితాంతం కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే సామాజిక సేవకులు లద్ద మల్లికార్జున్, సుధాకర్, ఎండి సాదిక్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం నాచారం డివిజన్‌లో సామాజిక ఐక్యతను మరింత బలపరిచేలా విజయవంతంగా ముగిసింది.

# ఖేడ్‌లో అక్రమ మద్యం రాజ్యం

**- గల్లీ గల్లీ బెల్ట్ షాపుల జాలం**

**- కోడి కూయకముందే తెరుచుకుంటున్నబెల్ట్ దుకాణాలు**

**- అధికారుల మౌనం వెనుక మామూలు మత్తు**

**ఆప్కారి శాఖ అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది వ్యవహారం**

**నారాయణఖేడ్ :** నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట మండలలో మద్యం వ్యాపారం అదుపుతప్పుతోంది. గ్రామాలు, తాండాలలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి, మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ చూసినా ఇళ్లలోనే బార్‌ల తరహాలో మద్యం అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది .నిబంధనల ప్రకారం వైన్ షాపులు, బార్లు సమయపాలన పాటించాల్సి ఉండగా, బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలూ తెరుచుకుని అక్రమ విక్రయాలు జరుపుతున్నాయి. కోడి కూయకముందే ప్రారంభమయ్యే ఈ దుకాణాలు అర్ధరాత్రి దాకా నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయి .గ్రామాల్లోనే కొద్దిపాటి అదనపు ధర చెల్లిస్తే ఏ బ్రాండ్ మద్యం అయినా సులభంగా లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. క్వార్టర్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తూ అక్రమంగా దోపిడీ జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే... బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు ఏర్పాటు చేసి, బార్ అండ్ రెస్టారెంట్‌ల మాదిరిగా చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్ వంటి ఆహార పదార్థాలు అందిస్తున్నారు. దీంతో యువత మద్యం వైపు మరింతగా ఆకర్షితమవుతున్నారు. వైన్ షాపుల నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలపై కాటన్‌ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిద్రావస్థలో ఉందని ప్రజలు మండిపడుతున్నారు. ఇంకా, కర్ణాటక నుంచి కల్తీ మద్యం తెచ్చి విక్రయిస్తున్నారన్న ప్రచారం స్థానికుల్లో భయాందోళనలకు దారితీస్తోంది. ఇలాంటి మద్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల పేరుతో అక్రమాలకు అండగా నిలుస్తున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మల్లాపూర్ డివిజన్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**- విజ్ఞాన భారతి హైస్కూల్‌లో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**- క్రీడలు, కళల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదల లక్ష్యం**



**ఉప్పల్, ఏప్రిల్ 18 (మీడియా టుడే):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని విజ్ఞాన భారతి హైస్కూల్‌లో ఈ సంవత్సరం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ బుచ్చిరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని క్రీడలతో పాటు కళలలోనూ తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని సూచించారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమగ్ర అభివృద్ధి సాధించాలన్నారు. స్కూల్ డైరెక్టర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ ట్రైనర్లు మరియు స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, పైళ్ల ప్రవీణ్ కుమార్, ఉస్మాన్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, లింగాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగ్లీపై ఆరోపణల్ని ఖండిస్తున్నాం

**ప్రధాన నిందితుల్ని విచారించి బాధితులకు న్యాయం చేయాలి**

**బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా హరినాయక్**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : బంజారా బిడ్డ, ప్రముఖ సింగర్ మంగ్లీపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది భూక్యా హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరి నాయక్ మాట్లాడుతూ మంగ్లీపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగిందని తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, సాక్ష్యాలను చూపాలి. కోర్టు శిక్షిస్తుంది. అలాగాకుండా వ్మీడియా సమావేశం పెట్టి చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంగ్లీ భవిష్యత్‌ను దెబ్బతీసే ందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. ప్రధాన నిందితుడిని విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కంపెనీలో మంగ్లీ వాటా ఉందా, బోర్డు డైరెక్టర్‌గా ఉందా అనే విషయాలు తేలకుండా ఆమెపై ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. నిన్ను వదలనంటూ ఏకవచనంతో మాట్లాడడం సరికాదని, న్యాయవాద వృత్తికే సుబ్బారావు కళంకం తెస్తున్నాడని ఆరోపించారు. సాక్ష్యాలు ఉంటే పోలీసులకు అప్పగిస్తే వారే విచారణ జరుపుతారని అన్నారు. అలాగాకుండా బంజారా బిడ్డపై అవాస్తవమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ధరావత్ వీరన్న మాట్లాడుతూ మంగ్లీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అన్నారు. తానే బాధితుల తరుపున ఉంటానని మంగ్లీ చెప్పిందనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. న్యాయవాది బాణోత్ మణిమాల మాట్లాడుతూ మంగ్లీపై ఆరోపణలు బంజారా జాతికి ఘోరమైన అవమానమన్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం చేతకాదని, ట్యాక్స్‌లకు కట్టకుండా తప్పించుకు తీరుగుతున్న వారిని ఏం చేయలేకపోతున్నారని, దేశంలో నెంబర్‌వన్ సింగర్‌గా ఎదుగుతున్న బంజారా బిడ్డపై మాత్రం అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లంబాడీలపై ఎందుకు కక్ష్య కట్టారని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మంగ్లీపై లేనిపోని అరోపణలు చేస్తే బంజారా జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్: మీడియా టుడే:ఏప్రిల్ 18:** హిందూ సమ్మేళన కరపత్రాన్ని నాగారం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజున హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ కట్కం రవి అధ్యక్షులు ఎనుగందుల రమేష్ ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక శిశు మందిర్ లో ఏప్రిల్ 28 మంగళవారం నాడు సాయంత్రం 5 :30 గంటల నుండి ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమం జరుపుతున్నట్లు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామివారు అనుగ్రహం భాషణం చేస్తారని, తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి లు సనాతన ధర్మం గూర్చి మార్గదర్శనం చేస్తారని, అలాగే శ్రీగోపూజ, సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా సకుటుంబ సపరివార సమేతంగా తరలిరావాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వ్యవస్థ కలదని వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు తెలిపారు.

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం పురుడు పోసిన అంబులెన్స్ సిబ్బంది

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్18:**



పురిటి నొప్పులతో గర్భిణీ అంబులెన్స్ లో ప్రసవం అయిన ఘటన కొడకండ్ల మండలంలో చోటుచేసుకుంది. కొడకండ్ల అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన బండి రాములమ్మ (36), అనే మహిళ కు పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు రాత్రి 12 గంటల 8 నిమిషాలకు అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్సు మహిళ ఇంటికి చేరుకుని అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వటంతో అంబులెన్స్ సిబ్బంది (ఈఎంటి) టెక్నీషియన్ బాకీ మల్లేష్ రాములమ్మకు పురుడు పోశారు. రాములమ్మకు మగ శిశువు జన్మించగా తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వారిని పాలకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేర్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పైలట్ మహేందర్ పాల్గొన్నారు.

## మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శించిన బిఆర్ఎస్ నేతలు



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రైతుల కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్ట్ ని సందర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి,తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్,శంకర్ నాయక్, పుట్ట మధుకర్ బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి,బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని పరిశీలించారు.

## త్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని వారికి కౌన్సిలింగ్

### ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ..రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్సై పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా



**చిలుకూర్ :-ఏప్రిల్ 18 (మీడియా టుడే )**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మహాధర్నా కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అన్ని నియోజకవర్గాల,మండలాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ సభ్యులు వేలాది సంఖ్యలో హైదరాబాద్ ధర్నా చౌక్ వద్దకు తరలి వెళ్లి ఈ మహధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభినయ్, ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీం, చిలుకూరు మండల అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, ఎలుగురి నరేష్, షేక్ రహీం,మీసాల సుమంత్, మణికంఠ తదితర యూత్ కాంగ్రెస్ యువకులు పాల్గొన్నారు

# మహిళా బిల్లుకు ఆమోదం

### - డీలిమిటేషన్ వద్దు - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : డీ లిమిటేషన్ సవరించి అన్ని పార్టీల ఆమోదంతో బిల్లును ప్రవేశపెట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ లో జరిగిన సంఘటన లో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డీ లిమిటేషన్ బిల్లు రెండింటిని బిజెపి మోడీ ప్రభుత్వం హడావుడిగా దొడ్డిదారిన నెగ్గించేందుకు , మోసపూరిత ఆలోచన చేసి బిల్లును పాస్ చేయించుకునేందుకు కుట్ర పన్నింది అని వారు ఆరోపించారు. ఇట్టి బిల్లును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ నేతృత్వంలో అన్ని విపక్ష పార్టీల ను కలుపుకొని జరిగే నష్టాన్ని వ్యతిరేకిస్తూ, విపక్ష పార్టీల ను దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకి చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను సేకరించి, వారి సలహాలు తీసుకొని బిల్లు పెడితే ఎవరికి నష్టం జరుగ కుండా చూడాలని వారు అన్నారు. గతంలోనే 2023లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది. వారు సంతకం చేశారు. అట్టి ఆమోదముద్ర పొందిన బిల్లును మరలా తీసుకొచ్చి విపక్ష పార్టీల ను మరియు దేశ ప్రజలను మోసం చేసే విధంగా ఎన్‌డి ఏ వారు కుట్ర పన్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాలరావు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బూర్లె లక్ష్మీనారాయణ, ఏలూరు శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# టీబీ నిర్మూలనకు వేగం

### ఖిల్లా వరంగల్‌లో ప్రత్యేక పరీక్షలు - అధిక ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

### - ప్రజల సహకారం కోరిన డీఎంహెచ్‌ఓ

**వరంగల్, జిల్లా బ్యూరో ఏప్రిల్ 18, మీడియా టుడే.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ పట్టణంలోని ఖిల్లా ప్రాంతంలో టీబీ నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో క్షయవ్యాధి (టీబీ) ఇంకా ప్రజలకు సవాలుగా ఉన్నదని తెలిపారు.చాలా సందర్భాల్లో వ్యాధి ఆలస్యంగా గుర్తించడం వల్ల చికిత్స కూడా ఆలస్యమవుతుందని పేర్కొన్నారు.టీబీ నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "టి.బి ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా వరంగల్ జిల్లాలో అధిక ప్రమాద గ్రామాలు, వార్డులను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తూ అనుమానిత కేసులను ముందుగానే గుర్తిస్తున్నామని చెప్పారు.ఎక్స్‌రేలో లక్షణాలు కనబడిన వారికి తేమడ పరీక్షలు చేసి, నిర్ధారణ అయిన వారికి వెంటనే ఉచిత చికిత్స అందిస్తున్నామని వివరించారు. వ్యాధి నియంత్రణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని



సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. సమయానికి పరీక్షలు చేయించుకుంటే టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వేదకిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో ఘనంగా అవార్డు పంపిణీ కార్యక్రమం

### విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు - భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18, మీడియా టుడే.**

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా అవార్డు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జీవితంలో ఏదో ఒకటి సాధించాలని ప్రతి ఒక్కరి మనసులో ఉండే లక్ష్యాలను నెరవేర్చడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా స్పష్టమైంది. గీతాంజలి పాఠశాల కూడా విద్యార్థుల స్వప్నాలను సాకారం చేయడంలో ఎల్లప్పుడూ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వివిధ విభాగాలలో అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుమతులు విద్యార్థుల్లో బాధ్యతను పెంచుతాయని, అవార్డులు అందుకున్న వారు వాటిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, వారి ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ఆయా విభాగాలలో బహుమతులు అందజేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటే అద్భుతాలు సాధించగలరని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా గడిపారు.చివరిగా విద్యా సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, వచ్చే సంవత్సరం మరిన్ని విజయాలు, అనుభవాలు అందించాలని ఆశిస్తూ విద్యార్థులు భావోద్వేగంతో తమ తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## మిర్యాలగూడ ఎల్ఐసి ఆఫీస్ ముందు యూటర్న్ డైవర్షన్ కల్పించాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే):**

మిర్యాలగూడ సాగర్ రోడ్, నేషనల్ హైవే హనుమాన్ పేట సాయిబాబా గుడి ఆర్చి, ఎల్ఐసి ఆఫీస్ ముందు యూటర్న్ డైవర్షన్ కల్పించాలని కోరుతూ స్థానిక 21, 22, 23, 24 వార్డు కౌన్సిలర్స్ పద్మాశెట్టి లక్ష్మి కోటేశ్వర్ రావు, వెలుగు ఇందిరా నాగరాజు, తీరంశెట్టి కోటి, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాశ్యామ్, సాయిబాబా గుడి అధ్యక్షులు గౌరు దయాకర్, కూరపాటి సాంబశివరావు, నీలా పాపారావు, పెండ్యాల పద్మ, కొంగరి కిరణ్, కడియం సైదులు, పాలేటి వంశీ లు కలిసి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లకు వినతి పత్రం ఇచ్చారు. ఈ యూటర్న్ వల్ల హనుమాన్ పేట, వాసవి నగర్, కూర్చున్న గాంధీ బొమ్మ, అశోక్ నగర్, శివాజీ నగర్, రైల్వేస్టేషన్, నాగార్జుననగర్, రెడ్డికాలనీ, సాయినగర్, బైపాస్ ఏరియాలకు ఈ డైవర్షన్ చాలా ముఖ్యమైంది కావున ప్రజలు ఇబ్బందులను గుర్తించి యూటర్న్ ను ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పాల సుబ్బారావు, మేడి నవీన్, సైదులు, మేకల రవి, మందడి మధు, నాల్ల యాదయ్య, తొండపు బాబులు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం ,ఏప్రిల్ 19, 2026

# బంజారా బిడ్డపై అవాస్తవమైన అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**-బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా హరినాయక్**



**మీడియా టుడే ఖమ్మంప్రతినిధి :**

ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హరినాయక్ మాట్లాడుతూ మంగ్లీపై ఘోరాతి ఘోరమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయనవాపోయారు.బంజారా బిడ్డ, ప్రముఖ సింగర్ మంగ్లీపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తున్నారని,వాటిని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది భూక్యా హరినాయక్ పేర్కొన్నారు.తప్పు జరిగిందని తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, సాక్ష్యాలను చూపాలి. కోర్టు శిక్షిస్తుంది. అలాగాకుండా వ్నెడియా సమావేశం పెట్టి చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంగ్లీ భవిష్యత్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. ప్రధాన నిందితుడిని విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కంపెనీలో మంగ్లీ వాటా ఉందా, బోర్డు డైరెక్టర్‌గా ఉందా అనే విషయాలు తేలకుండా ఆమెపై ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. నిన్ను వదలనంటూ ఏకవచనంతో మాట్లాడడం సరికాదని, న్యాయవాద వృత్తికే సుబ్బారావు కళంకం తెస్తున్నాడని ఆరోపించారు. సాక్ష్యాలు ఉంటే పోలీసులకు అప్పగిస్తే వారే విచారణ జరుపుతారని అన్నారు. అలాగాకుండా బంజారా బిడ్డపై అవాస్తవమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ధరావత్ వీరన్న మాట్లాడుతూ మంగ్లీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అన్నారు. తానే బాధితుల తరుపున ఉంటానని మంగ్లీ చెప్పిందనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. న్యాయవాది బాణోత్ మణిమాల మాట్లాడుతూ మంగ్లీపై ఆరోపణలు బంజారా జాతికి ఘోరమైన అవమానమన్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం చేతకాదని, ట్యాక్స్‌లకు కట్టకుండా తప్పించుకు తీరుగుతున్న వారిని ఏం చేయలేకపోతున్నారని, దేశంలో నెంబర్‌వన్ సింగర్‌గా ఎదుగుతున్న బంజారా బిడ్డపై మాత్రం అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లంబాడీలపై ఎందుకు కక్ష్య కట్టారని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మంగ్లీపై లేనిపోని అరోపణలు చేస్తే బంజారా జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు

**సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

మీడియా టుడే, ఏప్రిల్ 18 : జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భం భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ , రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యల పై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారుకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా బిల్లుకు వ్యతిరేకించిన పార్టీలపై బీజేపీ మహిళా మోర్చా నిరసన



**కొత్తగూడెం, ఏప్రిల్18(మీడియా టుడే):**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్, డీఎంకే పార్టీల చర్యలను ఖండిస్తూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సముద్రాల గాయత్రి మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రధాని మోదీ సంకల్పాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా ప్రతిపక్షాలు తమ మహిళా వ్యతిరేక వైఖరిని బయటపెట్టుకున్నాయని పేర్కొన్నారు. మహిళల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న పార్టీలే వాటిని కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా సాధికారతకు బీజేపీ కట్టుబడి ఉందని, దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని గాయత్రి అన్నారు. రాబోయే కాలంలో మహిళలు తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు వాణి, లక్ష్మి, సుజాత, రుక్మిణి, రూప, సరోజ, పద్మ, మంజుల, సక్కుబాయ్, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు భారీ స్పందన

**గ్రామీణ యువతకు జాబ్ మేళా గొప్ప వేదిక: ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్.**

**55 మందికి ఉద్యోగాలు**



**భద్రాచలం ,ఏప్రిల్ 18(మీడియా టుడే):**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో కెరీర్ డెవలప్మెంట్ అండ్ ప్లేస్మెంట్ సెల్, కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా ఈ మేళాను నిర్వహించగా, భద్రాచలం పరిసర ప్రాంతాల నుంచి 248 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాగ సుమ పర్యవేక్షణలో జరిగిన ఎంపిక ప్రక్రియలో ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. పలు దఫాల ఇంటర్వ్యూల అనంతరం మొత్తం 55 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శ్రీ విజయ బయో ఫర్టిలైజర్ సంస్థ సేల్స్ ఎగ్జిక్యూటివ్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో 30 మందిని ఎంపిక చేసుకోగా, శ్రీ అక్షయ హెచ్‌ఆర్ సర్వీసెస్ బ్యాంకింగ్, ఫ్రంట్ ఆఫీస్, టెక్నికల్ విభాగాల్లో 25 మందిని ఎంపిక చేసింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు జాబ్ మేళాలు మంచి అవకాశాలని, ఎంపికైన వారు క్రమశిక్షణతో పనిచేసి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. కోఆర్డినేటర్ డాక్టర్ రాగ సుమ భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలతో ఇలాంటి ప్లేస్మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. కెమిస్ట్రీ విభాగాధిపతి హిమజ ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

**-నాణ్యమైన విత్తనాల సరఫరాపై తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం – 30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము మరియు కంది విత్తనాల సరఫరా.అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరంఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డిరాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు.వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు.సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సుల భంగా అందేలా సేవాభా వంతోపాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు .ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు.అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల నియంత్రణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజల కోసం కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలు

**చలివేంద్రాలతో ప్రజలకు ఉపశమనం -మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం,ఏప్రిల్18(మీడియా టుడే):**

కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంకల్పంతో మేయర్ మూడ్ గణేష్ స్వయంగా ముందుండి పలు కీలక ప్రాం తాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.ప్రజల అవసరాలపై అప్రమత్తంగా స్పందిస్తూ అమలు స్థాయిలో చర్యలు తీసుకుంటున్న నాయకత్వం ఇదే అని మేయర్ గణేష్ మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు రామవరం ( కొత్తగూడెం) హెడ్ ఆఫీస్(కొత్తగూడెం)పోస్ట్ ఆఫీస్(కొత్తగూడెం )బస్టాండ్ ఆటో స్టాండ్( కొత్తగూడెం)రైల్వే స్టేషన్(కొత్తగూడెం) కూరగాయల మార్కెట్(కొత్తగూడెం) దమ్మపేట సెంటర్ (పాల్వంచ)అంబేద్కర్ సెంటర్ (పాల్వంచ)మున్సిపల్ ఆఫీస్ (పాల్వంచ)బస్టాండ్ (పాల్వంచ) లలో ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిస్తున్న మేయర్ మూడ్ గణేష్ నాయకత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల సేవే లక్ష్యంఅనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు మేయర్ మూడ్ గణేష్.

# వాడవాడలా చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు కేతినేని హరీష్ పిలుపు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 20న జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కేతినేని హరీష్ చంద్ర పిలుపునిచ్చారు, అలాగే జిల్లా టిడిపి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ కార్యక్రమం అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ, మరియు కార్యాలయం వద్ద గల వృద్ధాశ్రమంలో అన్న వితరణ మరియు కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును కావున టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , నిన్న ఢిల్లీలో చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, బాధాకరం, రేవంత్ రెడ్డి టిడిపి కార్యకర్తల బలంతోనే గద్దెనెక్కారు అది మీకు తెలుసు దానికి కారణం చంద్రబాబుపై కేటీఆర్ నోటి దురుసు మాటలే మీరు ఇలానే మాట్లాడితే మీకు అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు. వీరితోపాటు చుండూరు రాజరాజేశ్వరి, పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కర్నాటి సీతారాములు, చల్లగుండ్ల రమేష్ తాళ్లూరు నారాయణ, పరిటాల నాగార్జున తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వ్యాపారవేత్త నవీన్ రావు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18, మీడియా టుడే.**
నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ప్రముఖ వ్యాపారవేత్త, రాష్ట్ర యువజన నాయకుడు పడిదేల నవీన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ రావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, వ్యాపార రంగంలో ప్రోత్సాహక చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రగతికి తమవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నవీన్ రావు తెలిపారు.


## పోరస్ ప్లాంట్‌లో ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు 2026



**కోదాడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే)–:**
మండల పరిధిలోని నల్లబండగూడెం లో గల పోరస్ ఫ్యాక్టరీ నందు 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని, అలాగే ప్లాంట్ సెక్యూరిటీ బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఫోరస్ ఫ్యాక్టరీ వారు అగ్ని నివారణ మరియు నియంత్రణ చర్యల్లో కేవలం ప్లాంట్ కు మాత్రమే కాకుండా సమీప గ్రామాల్లో కూడా ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్పందించి అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. అనంతరం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజ్మెంట్, కార్మికులు, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శివ, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్కమ్మచెరువులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**కుల్కచర్ల, ఏప్రిల్ 18(మీడియా టుడే)**



కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామం అక్కమ్మ చెరువులో శుక్రవారం సాయంత్రం ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతైన ఘటనలో శనివారం గాలింపు చర్యలు కొనసాగాయి. ఈ తరుణంలో శనివారం ఉదయం నుండి స్థానిక పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా గల్లంతైన రామస్వామి మృతదేహం చెరువులో లభ్యమైంది. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుల్కచర్ల ఎస్ ఐ రమేష్ కుమార్ తెలిపారు.

## తెలంగాణకు బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

### అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 18:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ దేశ పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్ లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ ను బలపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి హరి కిషన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్, నల్ల సంజీవ్ కుమార్ , అజం, మహిందర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చంద్రమౌళి నాగరాజు,వినయ్, లవాన్,డేవిడ్, రోహిత్, ముజహిత్ మరియు మహిళా నాయకురాలు జయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మహా ధర్నాకు ఖమ్మం నుంచి

# భారీగా బయలుదేరి వెళ్లిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

**-మహా ధర్నా విజయవంతం పై యువజన కాంగ్రెస్ శ్రేణులకు**

**కృతజ్ఞతలు తెలియజేసిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా ఈరోజు ఉదయం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో వేలాదిమంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇండో అమెరికన్ డీల్ కు వ్యతిరేకంగా జరిగిన మహా ధర్నా కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో జిల్లా నుండి వందలాది మంది కార్యకర్తలు హైదరాబాద్ బయలుదేరి మహాధర్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు అధిక సంఖ్యలో మహాధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశారు.జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాలగంగాధర్,జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ చౌదరి ,జిల్లా కార్యదర్శి బిచ్చల అన్వేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కిరణ్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జగం రాజేష్ ,అంబటి ఈశ్వర్ ,చల్లగుండ్లసాయితేజ,మండల అధ్యక్షులు రెడ్డిబోయిన ముత్తరావు, రాకేష్, తనికెళ్ళ ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు ,యువజన కాంగ్రెస్ నాయకులు చామకూరి ,బెజ్జం నవీన్ ,యడ్లపల్లి తరుణ్ ,వెంకటేష్,బిచ్చల వినోద్,రాము,యడపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే):**
మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కమిషనర్ జి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ద్వారా చిన్న వ్యాపారులు పొందగల ప్రయోజనాల గురించి వివరించారు. టీఎంసీ మెప్మా పి బక్కయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల పాత్రను వివరించారు. స్థానిక వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈడీసీ మేనేజర్ జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానం అవసరమైన పత్రాలు, దాని ప్రయోజనాలను వివరంగా తెలియజేశారు. ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ పి హర్షవర్ధన్ కార్యక్రమాన్ని సమన్వయం చేసి




పాల్గొన్న వారికి మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాస్, డిఇఓ సతీష్ టిఎల్ఎఫ్ అధ్యక్షులు అరుణ, అనిత, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు సోమీదేవి పాశం పద్మ, మెప్మా ఆర్ పేలు చంద్రకళ, అనిత, ఝాన్సీ, లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో "గోస్ట్ డ్యూటీలు"

**హాజరు లేకుండానే - రిజిస్టర్‌లో పూర్తి హాజరు**

**మణుగూరు,ఏప్రిల్ 18(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ శాఖలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విధులకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లలో సంతకాలు చేస్తున్నారని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు.పలు ప్రాంతాల ఎక్సైజ్ స్టేషన్లలో ఎస్‌హెచ్‌ఓలు నెలలో ఒకసారి మాత్రమే కనిపించి, మిగతా రోజులు గైర్హాజరుగా ఉంటున్నారని తెలిపారు. అయితే రికార్డుల్లో మాత్రం నెలలో అన్ని రోజులు హాజరైనట్లు సంతకాలు ఉన్నాయని పేర్కొన్నారు.స్టేషన్‌కు వచ్చిన ప్రజలకు "రైడ్‌లో ఉన్నాం" అని చెప్పి తప్పించుకుంటున్న అధికారులు, వాస్తవానికి ఖమ్మంలోనే ఉంటూ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ఆర్టీఐ చట్టం కింద సమాచారం కోరితే, సీసీ కెమెరాలు పనిచేయడం లేదని లేదా లేవని అధికారులు చెప్పడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. మరోవైపు రిజిస్టర్‌లలో పూర్తి హాజరు నమోదు అవడం అవినీతి సూచనగా పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, కమిషనర్ తక్షణ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉన్నత స్థాయిలో ఫిర్యాదు చేసి హైకోర్టులో పిల్ దాఖలు చేస్తానని హెచ్చరించారు.



## కాంట్రాక్టర్ అవుతారమెత్తిన అధికార పార్టీ నాయకులు

**నాసిరకంగా సీసీ పనులు - వరికుప్పల యల్లయ్య (ఉపసర్పంచ్)**



**మునగాల ఏప్రిల్ 18 మీడియా టుడే–:**
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారని మునగాల మండలం సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుపల ఎల్లయ్య ఆరోపించారు. నిబంధన ప్రకారం 60% రోబో శ్యాండ్, 40 శాతం శ్యాండ్ ఉపయోగించాలి కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా సిసి రోడ్ నిర్మాణం చేపడం జరిగిందని తెలిపారు.అధికార పార్టీ నాయకులే కాంట్రాక్టర్ అవుతారమెత్తి ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి, పంచాయతీరాజ్ ఏఈ లకు ఫిర్యాదు చేసిన కాసులో కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదని తెలిపారు. నాసిరకంగా రోడ్ల నిర్మాణ పనులు చేపడితే పగుళ్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అధికారులకు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అండదండలతో నాసిరకంగా పనులు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ట్రాఫిక్ నియమాలతోనే ప్రమాదాల నియంత్రణ

### డీఎస్పీ ఆదినారాయణ

**కొత్తగూడెం,ఏప్రిల్18(మీడియా టుడే):**
కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో "అరైవ్ –అలైవ్ " అవగాహన కార్యక్రమం నిర్వహించారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాపాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందని, బాధ్యతగల పౌరులుగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్యక్రమంలో




పాల్గొన్నవారు రోడ్డు భద్రతా నియమాలను పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామపురం గ్రామంలో నీటి కొరతను సమీక్షిస్తున్న గ్రామ సర్పంచ్



**చిలుకూరు ,ఏప్రిల్ 18 (మీడియా టుడే)–:**

చిలుకూరు మండల పరిధిలో రామాపురం గ్రామంలో బోరు బావులలో ఎండాకాల తీవ్రతకు నీటి ఊటలు తక్కువ కావడం వల్ల గ్రామంలో కొంత నీటి సమస్య ఏర్పడుతుంది అని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి కొరత ఇబ్బంది జరగకుండా ప్రతి పనిని నిబద్ధతతో నిర్వహిస్తున్నటువంటి రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ పాలకవర్గం పనులు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కోటేశ్ వర్మ వార్డు మెంబర్, వేముల వినీత సైదులు వార్డు మెంబర్ దూదిపాల వెంకటేష్ మీసాల వెంకటరమణ ఆలేటి ప్రశాంత్ గిద్దె శ్రీను ఆలేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ఉప మేయర్కి ఆటో నాయకులు సన్మానం




**కొత్తగూడెం : ఏప్రిల్ 18( మీడియా టుడే )**

పట్టణంలోని సూపర్ బజార్ రైల్వే స్టేషన్ ఆటో అడ్డా వద్ద కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఉప మేయర్ కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ఆ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఆటో అడ్డాలు ఉండటంతో డ్రైవర్లకు తాగునీటి అవసరం ఎక్కువగా ఉండటం ఆ ప్రాంత ప్రజలకు కూడా చలివేంద్రం అవసరం ఉన్న దృశ్య. ఈ అవసరాన్ని గుర్తించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అన్ని వర్గాలకు సంతోషాన్ని కలిగించి.ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మేయర్ ని శాలువాలతో సత్కరించి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల దాహం తీర్చడం కోసం చేపట్టిన ఈ మంచి కార్యక్రమంపై వారు ఆనందం వ్యక్తం చేశారు.మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలు అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల తరఫున ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఉప మేయర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు ,అడ్డ బాధ్యులు ప్రభాకర్ ,ప్రేమ్, పాషా, శ్రీను, రమేష్, వెంకటేశ్వర్లు, దుర్గ, వెంకట్ ,సర్వయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాల్లో అంతరాయం

**అనంతగిరి, ఏప్రిల్ 18 (మీడియా టుడే)–:**

అనంతగిరి మండలంలోని అనంతగిరి సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అనంతగిరి సబ్ స్టేషన్ పరిధిలోగల అనంతగిరి, కానాపురం, అజ్మీర తండా, అమీనాబాద్,పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, మీట్యా తండా, కిష్టాపురం మరియు మొగలాయి కోట గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయే ఉంటుందని ఓ ప్రకటనలో అనంతగిరి ఏఈ తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు

**మద్యం సేవించి పట్టుపడితే గరిష్టంగా ఆరు నెలల జైలు శిక్ష తప్పదు**

**మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్షలు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపిఎస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 18**

సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు శనివారం రోజు సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు..

**విధించిన జైలు శిక్ష, జరిమానాల వివరాలు వెల్లడించిన ఎస్పీ**

09 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి ?4000,రూపాయల జరిమాన. 07 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000 రూ. జరిమానా , ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000. రు.. ఇద్దరికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమాన లు , జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న " ఆరైవ్ - ఆలైవ్ " (ూతీతీఱవ ూశ్రీఱవ )కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సొంత స్థలం మీదికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని

# బాధితుడు వేముల శ్రీనివాస్ ఆవేదన

**స్థలానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయి కోర్టును ఆశ్రయించా**

**కొందరు నాయకులు నాపై దౌర్జన్యానికి వస్తున్నారు - రెక్కల కష్టంపై బ్రతికే తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**

**దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదు - 25వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా**

**కోదాడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే)–:**



తమ సొంత స్థలం పైకి అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నరసింహారెడ్డి,సర్పంచ్ సురేందర్ రెడ్డి, స్టాలిన్, సుల్తాన్ లు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సర్వేనెంబర్ 552 లో 152 గజాల స్థలం 2008లో గఫూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశానని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లు తో బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ను విలేకరుల సమావేశంలో చూపించారు. మున్సిపల్ కమిషనర్కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

**గతంలో బీఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగాడుతున్నారు**

**25 వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా**

వేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం వేముల శ్రీనివాస్ కు మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఐకి ఘన సన్మానం

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 18)**



మహబూబాబాద్ జిల్లా గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వర్సా వినయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత తలుచుకుంటే అసాధ్యం ఏదీ లేదని, తమ శక్తి సామర్థ్యాలను నిర్మాణాత్మక పనుల కోసం వినియోగించాలని సూచించారు. అలాగే సమాజంలో క్రమశిక్షణతో జీవిస్తూ దురల వాట్లకు దూరంగా ఉండి సామాజిక సేవా కార్యక్రమాల్లో బాధ్యతాయుతంగా పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పానుగంటి రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి పానుగంటి అజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శులు సమ్మెట చాణక్య గౌడ్, కోల రంజిత్ గౌడ్, పూజాధికారి పూజారి సందీప్ గౌడ్, కార్యవర్గ సభ్యులు భీమగాని వేణు గౌడ్, సమ్మెట రఘు గౌడ్, మంద సాయి గౌడ్ పాల్గొన్నారు.అలాగే గూడూరు గౌడకుల పెద్దలు పొన్నం వెంకన్న గౌడ్, బుర్ర జోగయ్య గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, ముంజాల సదానందం గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## సురక్షిత ప్రయాణాలే 'అరైవ్ అలైవ్' లక్ష్యం

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 18 :**

సురక్షిత ప్రయాణాలే 'అరైవ్ అలైవ్' లక్ష్యమని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ లోని ఆర్ డీ క్యాంపు కార్యాలయంలో రామచంద్రపురం పోలీస్, ట్రాఫిక్ పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజలు, యువత, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రాణాలను కాపాడుకుందామన్నారు. 'బిహెచ్ఈఎల్ ఉద్యోగులు అంటేనే ఒక్క క్రమశిక్షణ కు మారుపేరని అన్నారు. అలానే ఈ రోజున హాజరైన మీరు.. బిహెచ్ఈఎల్ లో 35000 మంది ఉద్యోగులు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాల అన్నారు. అందరూ హెల్త్, ప్రమాద భీమా ఇన్సూరెన్స్ తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఒక్క నిబద్దత, క్రమశిక్షణతో విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలనే నియమం ఆచరించాలన్నారు. కారులో ప్రయాణించేటప్పుడు డాష్ బోర్డు లో దేవుడి ఫోటో పాటుగా మీ కుటుంబ సభ్యుల ఫోటో పెట్టుకుంటే, కారు లో కుటుంబ సభ్యుల కోసమైన తక్కువ వేగంతో వెళ్తారన్నారు. ప్రభుత్వం ఎన్నిరకాలుగా చలాన్లు వేసిన మనలో మార్పు రానంతవరకు వేస్ట్ అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ ఆది మూర్తి , సీఐలు విద్యాసాగర్ , జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల అమలులో నిర్లక్ష్యం ఆందోళనకరం

**సీఐ నాగరాజు రెడ్డి -"జీరో ఎన్ఫోర్స్‌మెంట్"లో భాగంగా విస్తృత వాహన తనిఖీలు.**

**- నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్, భవిష్యత్తులో కఠిన చర్యలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్18(మీడియా టుడే):**



దేశంలో చట్టాలు రోజురోజుకీ కఠినతరం అవుతున్నప్పటికీ, వాటి అమలు విషయంలో నిర్లక్ష్యం పెరుగుతుండటం ఆందోళనకరమని అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి పేర్కొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "జీరో ఎన్ఫోర్స్‌మెంట్" ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం అశ్వారావుపేటలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని ఆపి పత్రాలు పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ నాగరాజు రెడ్డి మాట్లాడుతూ,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం సాధారణ విషయంగా మారిపోవడం ప్రమాదకరమని తెలిపారు."చట్టం ఉంది కానీ అమలు లేదు" అనే భావన ప్రజల్లో బలపడటం వల్లే నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదనే నిర్లక్ష్య ధోరణి పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తనిఖీల సందర్భంగా వందకు పైగా ద్విచక్ర మరియు నాలుగు చక్రాల వాహనాలను పరిశీలించగా, నెంబర్ ప్లేట్లు లేని సుమారు 50 వాహనాలను గుర్తించారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వాహనదారులు, ట్రిబుల్ రైడింగ్ చేసిన వారు, సరైన పత్రాలు లేని వాహనదారులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు.కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రజల్లో అవగాహన పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ యయాతి రాజు, ఎస్ఐ అఖిల తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి



**నిజామాబాదు, ఏప్రిల్ 18 (మీడియా టుడే ప్రతినిధి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సీపీఓ రతన్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు కృష్ణవేణి, నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాలలో ప్రవేశాలను పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 మీడియా టుడే**
: వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలను పెంచాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై వసతి గృహ సంక్షేమ అధికారులు, గురుకులాల జిల్లా కోఆర్డినేటర్లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంక్షేమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ డైట్, కాస్మోటిక్ చార్జింగ్ లను పెంచిందని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించి వసతి గృహాల్లో ప్రవేశాలను పెంచే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు, మరమ్మత్తు పనులు చేపట్టే విధంగా ఇంజనీయర్ అధికారులను సమన్వయ పరచుకోవాలని కలెక్టర్ సూయించారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వసతి గృహాల్లో చేరే విధంగా ప్రచారాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంపు లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో సంక్షేమ కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడాలని కలెక్టర్ తెలిపారు. జూమ్ మీటింగ్ లో సీఈవో సుధీర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత బిల్లు, రాజకీయ వాస్తవాలు, ఆవేదన, ఆత్మ పరిశీలన

**బెక్కం వేణుగోపాల్ రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గం**



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 18**
వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ వ్యాప్తంగా కోట్లాది మహిళల్లో ఆశలను రేకెత్తించినా, ఆచరణలో నిలవలేకపోయిన ఒక చారిత్రాత్మక అవకాశం. ఈ బిల్లును ప్రవేశపెట్టిన తీరు, దాని చుట్టూ నడిచిన రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే మహిళల సాధికారత పట్ల నిజమైన నిబద్ధత కంటే, రాజకీయ ప్రయోజనాల లెక్కలు ముందుకు నడిపినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పైకి మహిళలపై ప్రేమ, గౌరవం అనే భావనను ప్రదర్శించినా, లోపల మాత్రం అవకాశవాద రాజకీయమే ప్రధాన పాత్ర పోషించినట్లుగా అనిపిస్తుంది. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, రాజకీయ ప్రతినిధిత్వం కల్పించాల్సిన ఈ బిల్లు, మరోసారి రాజకీయాల బలిపీఠంపై నిలిచిపోయింది. బిల్లు వీగిపోయిందనే విషయం ప్రజలకు తెలిసిందే. కానీ దాని వెనుక ఉన్న ఉద్దేశాలు, వ్యూహాలు "నోట్లో ఒకటి, నొసటితో మరొకటి" అన్నట్టుగా ప్రజలకు బహిర్గతమవుతున్నాయి. మహిళా సాధికారత పేరుతో ముందుకు వచ్చిన ఈ చర్చలో, డిలిమిటేషన్ అంశాన్ని కలిపి తీసుకురావడం ద్వారా అసలు లక్ష్యం ఏమిటన్న అనుమానం సహజంగానే ఉత్పన్నమైంది. మహిళల అభ్యున్నతికి స్పష్టమైన మార్గదర్శకత ఇవ్వాల్సిన సమయంలో, రాజకీయ లాభ నష్టాల కోసం ప్రతిపక్షాలను బలహీనపరిచి, మహిళల మద్దతు పొందాలనే ప్రయత్నం కనిపించడం విచారకరం. ఇది కేవలం ఒక బిల్లు విఫలం కావడం మాత్రమే కాదు ఇది మహిళల ఆశలు, వారి స్వరం, వారి భవిష్యత్తుకు తాత్కాలిక నిరాకరణ. అయితే, ఈ పరిణామాన్ని ఒక రాజకీయ మలుపుగా కూడా చూడవచ్చు. అధికార పక్షంపై ప్రశ్నలు లేవనెత్తే ఈ సందర్భం, ప్రతి పక్షాలకు ఒక అవకాశం. కానీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం, వ్యూహం, నాయకత్వం అవసరం. లేకపోతే, అదే పరిస్థితిని తిరగరాసే శక్తి మళ్లీ ప్రత్యర్థి వర్గాల చేతుల్లోకి వెళ్తుంది. ఈ సమయంలో అత్యంత అవసరమైందిఅంతర్మథనం, ఆత్మపరిశీలన, మేధోమథనం. గతంలో యూపీఏ కాలంలో ఉన్నట్లు, అనుభవజ్ఞులైన నాయకత్వం, మేధావుల మార్గదర్శకత్వం ఎంతో కీలకం. ఆ కాలంలో డా. మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, ఏ.కే. ఆంటోనీ, పి. చిదంబరం వంటి అనుభవజ్ఞుల మేధస్సును సమన్వయం చేస్తూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయంగా ఫలితాలను ఇచ్చాయి. అదే విధంగా సమగ్ర చర్చలు, వ్యూహాత్మక ఆలోచనలు లేకుండా, ప్రస్తుత శక్తివంతమైన నాయకత్వాన్ని ఎదుర్కోవడం సులభం కాదు అన్నది స్పష్టమైన వాస్తవం. రాబోయే రోజుల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేయనున్నాయి. ఈ రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు, భవిష్యత్ జాతీయ రాజకీయ సమీకరణాలకు పునాది కావచ్చు. నా ఆలోచన ప్రకారం, ప్రస్తుత పరిణామాలు అధికార పక్షానికి ఒక హెచ్చరికలా కనిపిస్తున్నాయి. ఒక "కౌంట్ డౌన్" ప్రారంభమైనట్లు భావించవచ్చు. కానీ అదే సమయంలో, ప్రతిపక్షాలు తమ బలహీనతలను గుర్తించుకుని, సరైన వ్యూహంతో ముందుకు రాకపోతే, ఈ అవకాశమే మరోసారి చేజారిపోవచ్చు. అలా అయితే, అధికార పక్షం తమ రాజకీయ పాచికలను మళ్లీ విజయవంతంగా ప్రయోగించే అవకాశం ఉంది. మహిళా సాధికారత ఒక నినాదం కాదు అది దేశ అభివృద్ధికి, సమానత్వానికి, ప్రజాస్వామ్య బలానికి మూలస్తంభం. అందుకే, దీనిపై రాజకీయ ప్రయోజనాల కంటే, నిజమైన నిబద్ధత, పారదర్శకత, కార్యాచరణ అవసరం. మహిళల భవిష్యత్తు, దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది.
వ్యాసకర్త
మీ శ్రేయోభిలాషి,
బెక్కం వేణుగోపాల్ రెడ్డి

## భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఏప్రిల్ 17 ఒక చీకటి రోజు

**భారత దేశంలోని మహిళలందరికీ జరిగిన క్షమించరాని ద్రోహం**

**-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబిసి మోర్చా, - డాక్టర్. వెన్న ఈశ్వరప్ప**

**కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం**



**మహబూబ్‌నగర్. ఏప్రిల్18(మీడియా టుడే):-**
"ఏ దేశంలో అయితే మహిళలు గౌరవింపబడతారో, ఆ దేశంలో దేవతలు కొలువై ఉంటారు."భారత దేశం పుణ్యభూమి, ప్రపంచానికే విశ్వగురువు. అట్టి మన భారత దేశ చరిత్రలో, మహిళా సాధికారత కోసం, వారి గౌరవం కోసం కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం, ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసింది. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ, పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ, దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుంది. మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ మరియు దాని ఐ.ఎన్.డి.ఐ కూటమి తమ మహిళా వ్యతిరేక ఆలోచనా ధోరణిని మరోసారి బయటపెట్టుకున్నాయి. ముప్పై ఏళ్ల పాటు మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ అడ్డుకుంది. ఆ తర్వాత దీన్ని పరిహాసం చేసింది. ఈరోజు ఏకంగా దీన్ని నిలిపి వేసింది. ఇది రాజకీయం కాదు.. మహిళలు సాధికారత సాధిస్తారనే భయం! మహిళలు అధికార పీఠాలను అధిరోహిస్తుంటే రాహుల్ గాంధీకి, ఆయన మిత్రపక్షాలకు ఎందుకు అంత భయం? మహిళలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడటమే తప్ప, వారిని చట్టసభల ప్రతినిధులుగా చూడటం కాంగ్రెస్‌కి ఇష్టం లేదా? మన తల్లులు, అక్కా-చెల్లెళ్లు, ఆడబిడ్డలు, కూతుర్లకు సాధికారత కల్పించే ఒక బిల్లు వీగిపోతుంటే, సంబరాలు చేసుకోవడం కంటే సిగ్గుచేటు మరొకటి లేదు. పార్లమెంటు లోపల వారు కొట్టిన చప్పట్లు భారతదేశంలోని ప్రతి మహిళను అవమానించడమే. ఇది మన భారత దేశంలోని ప్రతి తల్లికీ, అక్కకు, చెల్లెలికి మరియు ప్రతి మహిళకు జరిగిన ఘోరమైన అన్యాయం. కాంగ్రెస్ మర్చిపోతున్న విషయం ఏంటంటే.. భారత మహిళా లోకం ఇదంతా క్షుణ్ణంగా, నిశ్శబ్దంగా గమనిస్తోంది. భారత దేశ మహిళలు ఆధిపరాశక్తి స్వరూపాలు. రాబోయే ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సుల ద్వారా భారత మహిళలు కాంగ్రెస్ పార్టీకి మరియు ఇండి కూటమికి తగిన బుద్ధి చెబుతారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలైన పెంచండి జైల్లో నైన పెట్టండి

**- ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు పెంచాలి**

**-21 న వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**-పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి**

**మహబూబ్‌నగర్. ఏప్రిల్18(మీడియా టుడే ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలైన పెంచండి లేకపోతే కార్మికులం జైల్లో నైనా పెట్టండి అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలోని ఎదిర లోని మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంటాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. అనంతరం 21న జరిగే ఆందోళన నోటీసును మెడికల్ కళాశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఆసుపత్రులలో ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేకుండా ఉద్యోగ భద్రత కు, కనీస వేతనాలకు నోచుకోక దినదిన గండంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్,సూపర్వైజర్ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరం నుంచి ఇప్పటివరకు లేబర్ జీవోలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరణ చేయలేదని కార్మిక చట్టాల ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జీవోలు సవరించి వేతనాలు పెంచాల్సి ఉన్న పాలకుల ఉదాసీనత వైఖరి ఫలితంగా కార్మికులు పెట్టి చాకిరికి గురవుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న ఒకే వైద్యరంగంలో ఒకే జీవో నెంబర్ 60 ఉన్నప్పటికీ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ థర్డ్ పార్టీ ఏజెన్సీ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల చెల్లింపుల్లో భారీ వ్యత్యాసాలు కొనసాగడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రభుత్వ అధినేతలు, అధికారులు ఉద్దేశపూర్వకంగానే అనేక లోసుగులతో కార్మికులకు నష్టదాయకమైన గైడ్లెన్స్ రూపకల్పన చేసి ఏజెన్సీ కాంట్రాక్టర్ల జేబులు నింపే విధంగా దశాబ్దల కాలంగా కొనసాగుతూనే ఉన్నదని ధ్వజం ఎత్తారు. ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ ప్రస్తుత ఏజెన్సీల కాలపరిమితి ముగిసి ఏడాది గడుస్తున్న వాటిని రద్దు చేయకుండా పాత ఏజెన్సీలకే గడువు పెంచుతూ



అనుమతులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి నేరుగా కార్మికులకు వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని, జాతీయ పండగ ఆర్జిత సెలవులు కాంట్రాక్టు కార్మికులకు వర్తింపచేయాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంవత్సరంలో ఒక నెల వేతనం బోనస్ గా కార్మికులకు అందించాలని తదితర డిమాండ్లతో ఈనెల 21న హైదరాబాద్ కోఠి లోని తెలంగాణ వైద్య విద్య సంచాలకులు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయాలను వేలాదిమంది ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులతో దిగ్బంధనం చేస్తున్నామని అన్నారు. చలో హైదరాబాద్కు కాంట్రాక్టు పారిశుద్ధ సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల బ్రాంచ్ యూనియన్ నేతలు కార్మికులు సాయి ప్రకాష్,కె .శ్రీనివాసులు, నరసింహ, నరేష్,శ్రీను,విజయ మోహన్ రెడ్డి,గోపి, చిట్టెమ్మ, సత్యమ్మ, నరసమ్మ భీమమ్మ, కృష్ణమ్మ, అనసూయ,యాదమ్మ, మాధవి, వెంకటమ్మ, దేవమ్మ, సుజాత,లక్ష్మి,సావిత్రి, భూదేవి,మంజుల, తిరుపతమ్మ ,మన్నెమ్మ ,అంజమ్మ, ఉషారాణి, మాధవి, చంధన ,సువర్ణ,దేవమ్మ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత నిర్లక్ష్యం

## రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 18**



: కరీంనగర్‌లో ఘనంగా " అరైవ్ అలైవ్ " వారోత్సవాలు బాధిత కుటుంబాల గాథలు విని కంటతడి పెట్టిన సభికులు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ విచ్చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీల ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ. సదస్సులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు కలచివేసిన సంఘటన: ఇటీవల సంగారెడ్డిలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న ఘటన తనను ఎంతో కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి నిర్లక్ష్యం నిండు సంసారాన్ని ఎలా రోడ్డున పడేస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ వాహనదారులు కేవలం డ్రైవింగ్‌పైనే కాకుండా, చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ వాహనం నడపాలని అలాగే నిరంతరం "3 సెకండ్స్ బ్రేక్ రూల్" పాటించాలని సూచించారు. కంటతడి పెట్టించిన బాధితుల గాథలు: ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులు పంచుకున్న అనుభవాలు సభికులను కంటతడి పెట్టించాయి. వారి మాటలు వాహనదారులకు ఒక 'చెంపపెట్టు' లా ఉండాలని, రోడ్డుపై వెళ్లేటప్పుడు బాధ్యతగా ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ తరుపున నగదు అందజేశారు. అలాగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన లెటర్ టూ ఎ ఫాదర్ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు డీజీపీ చేతులమీదుగా అందజేశారు సకాలంలో స్పందించి రోడ్డు ప్రమాద బాధితులను గోల్డెన్ అవర్ ప్రమాదానికి గురైన గంటలోపు ఆసుపత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడినందుకు పలువురిని డీజీపీ స్వయంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సీపీ గౌస్ అలం మాట్లాడుతూ కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా గ్రామస్థాయి లో మరియు వార్డు స్థాయిల్లో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు రక్షణగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# దోమల మందు పిచికారి

**కోదాడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే)-:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం సర్పంచ్ పాలకీ సురేష్ నెమలిపురి ఆర్ఆర్ సెంటర్ లో గల గురుకుల పాఠశాల లో దోమల మందు పిచికారి చేయించారు. వారు మాట్లాడుతూ పిల్లలకి ఎటువంటి వ్యాధులు రాకుంట ముందు జాగ్రత్తల కోసం ఈ దోమల మందు పిచికారి చేయించడం జరిగింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిఆర్పీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలకు శ్రీకారం

**కామారెడ్డి ఏప్రిల్ 18(నిజామాబాదు మీడియా టుడే ప్రతినిధి):**



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు/మాజీ కౌన్సిలర్ పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర జిఆర్పీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు శ్రీకారం చుడుతోంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిఆర్పీ ట్రస్ట్ ద్వారా కీర్తిశేషులు పాక సావిత్రి అడుగు జాడల్లో నడవాలని అమ్మ ఆశీస్సులతో గత 6 సంవత్సరాల క్రితం నుండి తల్లి, తండ్రులు లేని వారికి , నిరుపేద పేద కుటుంబాల అమ్మాయి లకువివాహానికి పూస్తే, మట్టెలు ఆర్థిక సహాయం , పేద విద్యార్థులకు బుక్స్ కొరకు ఆర్థిక సహాయం అలాగే ఇంటి యజమాని చనిపోయిన వారి ఇంటికి 25 ల బియ్యం పంపిణీచేస్తునట్టు తెలిపారు.భవానిపేట గ్రామానికి, రజక కుటుంబనికి చెందిన కాబోయే కొత్త జంట కు నూతన బట్టలు పెట్టి 30కేజి నూనె అందజేసినట్టు తెలిపారు.

# ఆస్క్ పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణీ



**కోదాడ, ఏప్రిల్ 18 (మీడియా టుడే)-:**
అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(ఆస్క్ )ఆధ్వర్యంలో ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, సివిల్ కానిస్టేబుల్‌కుర్రి నాగరాజు పాల్గొని విద్యార్థులకు వారి చేతుల మీదుగా అంద చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ డా, బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఈ కోచింగ్ సెంటర్ ని అందరి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మంచి అనుభవం విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం,కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి సురేష్,కనుకు శ్రీకాంత్, అన్నేపాక. మహేష్, ఎం భవ్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో టీఓఎస్ఎస్ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 మీడియా టుడే:**
వికారాబాద్ జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాసా) ఎస్ఎస్సీ మరియు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి వికారాబాద్ టౌన్‌లో రెండు ఎస్ఎస్సీ, రెండు ఇంటర్మీడియట్ కేంద్రాలు, అలాగే తాండూరు టౌన్‌లో ఒక ఎస్ఎస్సీ మరియు రెండు ఇంటర్మీడియట్ కేంద్రాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. పరీక్షలు జరిగే అన్ని కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత ఎస్.హెచ్.ఓలు మరియు ఇన్‌స్పెక్టర్ అధికారులకు



స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ వివరించారు.పరీక్షల సమయంలో అవాంఛనీయమైన సంఘటనలు అరికట్టడానికి పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని , అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలని, బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అత్యాధునిక వైద్యంతో ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యుడు

**ఇబ్రహీంపట్నం, మీడియా టు డే**
యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకళ కన్వెన్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల మాట్లాడుతూ... మల్లయ్య అనే 40 ఏళ్ల వ్యక్తి మెదడులో ఆకస్మికంగా రక్తస్రావం జరిగి అంతర్గత ఒత్తిడి పెరిగి ముఖ్యమైన మెదడు భాగాలపై ఒత్తిడి ఏర్పడి సమయానికి చికిత్స అందించకపోతే శాశ్వత నాడి నష్టం లేదా మరణానికి దారి తీసే ప్రమాదం ఉంది. యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగిని ఐసీయూలో చేర్చి ప్రత్యేక వైద్య ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించాము. ఆ రోగికి అప్పటికే టానిక్ రూమటిక్ హార్ట్ డిసీస్ ఉండడంవల్ల, గుండెకి సంబంధించిన మందులు వాడడం వల్ల రక్తస్రావం ప్రమాదం మరింత పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని న్యూరో, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ నిపుణులు సమన్వయంతో చికిత్స అందించామన్నారు. సమయానికి చికిత్సను నిపుణుల పర్యవేక్షణలో అందించడం వల్ల క్రమంగా కోరుకున్నాడు పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆపరేషన్లు అవసరం లేకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ చేస్తూ కన్జర్వేటివ్ విధానంలో చికిత్స అందించాము. డాక్టర్ల సముచిత నిర్ణయాలు ఈ విజయానికి ప్రధాన కారణం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాణాపాయ స్థితి నుండి కోలుకున్న మల్లయ్య మాట్లాడుతూ... నాకు తలనొప్పి విపరీతంగా రావడంతో 4 రోజులపాటు యశోద ఆసుపత్రిలో వైద్య అందించారు. ఎలాంటి ఆపరేషన్లు చేయకుండా వచ్చిన ఈ సమస్యను నయం



చేసి మళ్లీ నా పనులు నేను యధావిదంగా చేసుకోగలుగు తున్నాను అన్నారు. యశోద హాస్పిటల్ వైద్యుల సహాయంతో నేను ప్రాణాలతో బతికి అందరి మధ్య తిరగ గలుగుతున్నాను అన్నారు. యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్ పేట్ డైరెక్టర్ గోరు కంటి పవన్ మాట్లాడుతూ... యశోద ఆసుపత్రులు అన్ని శాఖలలో అత్యధిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, సమగ్ర చికిత్స వ్యవస్థలతో క్లిష్టమైన న్యూరోలాజికల్ అత్యవసర పరిస్థితులు కూడా అత్యుత్తమ ఫలితాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర అధికారులతో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**

**సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎస్**

**సిఎస్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 మీడియా టుడే**
వికారాబాద్ జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ జిల్లాలో 34 గురుకుల పాఠశాలలున్నాయని, ఇట్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసు కుంటున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చిన్నచిన్న మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటా చారి, సీఈవో సుధీర్, డీఆర్ డిఓ శ్రీనివాస్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ బోల్తా తప్పిన ప్రమాదం

## - డ్రైవర్‌కు నిద్రమత్తు కారణమా

**మణుగూరు,ఏప్రిల్ 18(మీడియా టుడే):**
సింగరేణి మణుగూరు ఏరియాలోని ఓసీ--II వద్ద తెల్లవారుజామున టిప్పర్ లారీ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఓ కాంట్రాక్టర్‌కు చెందిన ఈ వాహనం మలుపు వద్ద అదుపు తప్పి తిరగబడినట్లు సమాచారం.ప్రాథమిక వివరాల ప్రకారం, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. తెల్లవారుజామున వాహనం నడుపుతున్న సమయంలో మలుపు వద్ద నియంత్రణ కోల్పోవడంతో లారీ ఒక్కసారిగా బోల్తా పడింది.అదృష్టవశాత్తు ఆ సమయంలో రహదారిపై ఇతర వాహనాలు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ఘటనతో వాహనాల భద్రత,




డ్రైవర్ల పని గంటలు, విశ్రాంతి సమయాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో ఈ ఘటన గుర్తు చేసింది.అధికారులు డ్రైవర్లపై పర్యవేక్షణ పెంచి, భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వం

**33% మహిళా రిజర్వేషన్లు బేషరతుగా అమలు చేయాలి**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్**

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18,మీడియా టుడే.**

దేశ సమైక్యత, సమగ్రతను దెబ్బతీసే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణలకు పాల్పడుతోందని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. 2023లో ఆమోదం పొందిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, "31వ రాజ్యాంగ సవరణ" పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దేశ ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నాయని నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు సాగిన ఈ ర్యాలీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాదగోని రవి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. డీలిమిటేషన్‌ను అశాస్త్రీయంగా చేపట్టి, దానితో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టడం ద్వారా రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.మహిళలకు నిజమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే ఎలాంటి కారణాలు చూపకుండా 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా డీలిమిటేషన్ ప్రక్రియను తీసుకురావడం సమంజసం కాదని ప్రశ్నించారు.




ప్రజల భావజాలానికి అనుగుణంగా విధానాలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్. రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, చుంచు జగదీశ్వర్, నగర నాయకులు మహమ్మద్ మహబూబ్ పాషా, ఎగ్గని మల్లికార్జున్, చీపురు ఓదెలు, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, బాబు రామస్వామి, జట్టి రాజు, అడపా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, ఏప్రిల్ 18 (మీడియా టుడే)-:**

తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనకల్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.సాదా బైనమా దస్తావేజులు క్రమబద్ధీకరణ ఫైల్స్ అన్నింటిని పారదర్శకంగా పూర్తి చేయుటకు ప్రతి లబ్ధిదారుని ఫైలు సమగ్రంగా విచారణ చేసి భూభారతి చట్టం 2025 మరియు తదుపరి వచ్చిన జీవోల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సర్వే




మరియు సరిహద్దుల చట్టం, 1923 ప్రకారం రీ సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలలో నిర్వహిస్తున్నందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టాలు మంజూరీ చేయుటకు ప్రభుత్వ ఆదేశముల ప్రకారం వెంటనే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయవలెనని కలెక్టర్ అన్నారు.శ్రీరామ ఎల్లమ్మ, భర్త నరసయ్య ఎర్ర పహాడ్ గ్రామ వాసి 2009 లో సర్వే నెంబరు 92 లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా బైనమా దస్తావేజు క్రమబద్ధీకరణ కొరకు 2020 లో దరఖాస్తు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ ఫైలు పెండింగ్ లో ఉన్నందువలన తహసిల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని కలవగా వెంటనే ఆమె ఫైలు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయుటకు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు - హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 18**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారుశనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.




**ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తాం**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారువీడియో కాన్ఫరెన్స్ లో పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ గీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# వాస్తవాలను వివరించడానికే చలో మేడిగడ్డ

**తెలంగాణ రాష్ట్రానికి జీవతార కాళేశ్వరం" - కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీళ్లు అందించి రైతులను ఆదుకోండి"**

**రేవంత్ రెడ్డి మూడే మూడే ప్రశ్నలు" - వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఆరూరిరమేష్**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్18**

జిల్లాలోని మహాదేవ్ పూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక మేడిగడ్డ బ్యారేజ్ కాదు అది 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌస్ లు, 203 కిలో మీటర్ల టన్నేళ్లు,1531 కిలో మీటర్ల కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెషర్ మైన్లు,530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్ చేసే వ్యవస్థ, అందులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,స్థానిక మాజీ శాసనసభ్యులు పుట్ట మధు, దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర వెంకటరమణ రెడ్డి, శంకర్ నాయక్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, మాలోత్ కవిత, భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని టిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు తదితరులు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గర్భిణీలకు అన్ని రకాల సేవలను అందించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 మీడియా టుడే**

వికారాబాద్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాతా శిశు సంరక్షణ, గర్భవతులకు అన్ని రకాల సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ, గర్భవతులకు అన్ని రకాల సేవలను అందిస్తూ వాటి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని,మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా పరిధిలో అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహణ 62 శాతం మాత్రమే ఉందని దీనిని 100 శాతం సాధించే విధంగా వైద్యులు కృషి చేయాలని సూచించారు. టి.బి వ్యాధిగ్రస్తుల స్క్రీనింగ్ పరీక్షలు మరియు నిర్ధారణ అయిన వారందరికీ చికిత్స అందిస్తూ వారి వివరాలు ఎప్పటికప్పుడు నిశ్చయ్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా నిరోధించడం కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశిత లక్ష్యం మేరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరగకపోవడం వలన జిల్లా విద్యాశాఖ అధికారి మరియు సాంఘిక సంక్షేమ శాఖ రీజినల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శిశు మరణాల నియంత్రణకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సంకల్ప్ కార్యక్రమ అమలుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆసుపత్రుల సూపరింటెంట్లు మరియు డిసి హెచ్ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా జాతీయ నాణ్యతా ప్రమాణాల నిబంధనలు తప్పకుండా పాటించాలని అందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైతే అంచనాలు రూపొందించినట్లయితే నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఇకనుండి జిల్లా పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రతి వారం ప్రగతి నివేదికలు తీసుకొని సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందజేస్తున్న వివిధ రకాల సేవల ను, సాధించిన ప్రగతి లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్ , ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, కొడంగల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ మాలతి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జ్యోతి, వైద్యులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధే విద్యా ప్రగతి పునాది

**జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**

**తూముకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల తనిఖీ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (ఏప్రిల్ 18):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రైమరీ, హై స్కూల్ కలిపి ఉన్న పాఠశాల కావడంతో విద్యార్థులకు కనీస సదుపాయాలు ప్రాధాన్యత క్రమంలో అందించాలని సూచించారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు అవసరమని ప్రిన్సిపల్ తెలియజేయగా, ప్రతిపాదనలు పంపించాలని సానుకూలంగా స్పందించారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్, నీటి ఎద్దడి సమస్యపై దృష్టి సారించారు. మున్సిపల్ నీరు సరిపోవడం లేదని, బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర మరమ్మత్తులను ముందుగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో ఐ. విజయ కుమారి, షామీర్‌పేట్ తహసీల్దార్ సుచరిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## ప్రజాబాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం

**- ఎక్లాస్‌ఖాన్ పేట తండాలో కొత్త ఎల్.టి స్తంభాల ఏర్పాటు**

నడిగూడెం, ఏప్రిల్ 18 (మీడియా టుడే)



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమం ద్వారా ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామంలో లూజ్‌గా ఉన్న మరియు విరిగిపోయిన ఎల్.టి లైన్ స్తంభాలను గుర్తించి, వాటి స్థానాల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి డా. వెంకట రమణ మాట్లాడుతూ, గ్రామంలో విద్యుత్ సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న మునగాల డివిజన్ ఏడీఈ (టూఆజు) రామ్‌నాయక్ కి, నడిగూడెం డివిజన్ ఏఈ (టూజు) గణేష్ కి, ఎక్లాస్‌ఖాన్ పేట క్లస్టర్ స్థాయి జూనియర్ లైన్‌మెన్ రాంబాబు కి మరియు విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ లైన్‌మెన్ రాంబాబు గారు, వార్డు సభ్యులు ధారావత్ అమ్రు గారు, మధార్ గారు, వాంకడోతు సుక్య గారు, గ్రామ పెద్దలు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

### గీసుకొండ పోలీస్ కేసు నమోదు

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18,మీడియా టుడే.**

మచ్చాపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దుగ్గొండి మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన రెడ్డి రమేష్ (46) ఉదయం తన బైక్‌పై కొనైమాకులలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.మచ్చాపూర్ సమీపంలో ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో వరంగల్ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేష్‌కు తీవ్ర తల గాయాలు కావడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 10 గంటల సమయంలో ఆయన మృతి చెందారు.మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సీఐ,డీ. విశ్వేశ్వర్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు హెలిప్యాడ్ సభాప్రాంగణం పార్కింగ్ ప్రాంతాలను తనిఖీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 :** జిల్లాలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగివివరాలుతెలుసుకున్నారు. పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, అవసరమైతే అదనపు స్థలాన్ని చదును చేసి వాహనాల నిలుపుదల సౌకర్యాన్ని విస్తరించాలని సూచించారు.హెలిప్యాడ్‌ను పరిశీలించిన సందర్భంగా, దుమ్ము ఎగరకుండా నీరు చల్లడంతో పాటు స్థలాన్ని సమంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్ డ బి ఈ.ఈ రమేష్,డీఎస్పీసూర్యనారాయణ, సీఐలు,ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి అన్నదానానికి వెంకటరామిరెడ్డి దంపతులు రూ. లక్ష విరాళం

**మీడియా టుడే మధిర:**



ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రాతఃకాల అర్చనలు, సుప్రభాత సేవ సర్వంగాభిషేకములు స్వామివారికి నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఖమ్మం జిల్లా మధిర పట్నం సుందరయ్య నగరానికి చెందిన యరమల వెంకట్రాంరెడ్డి అనురాధ దంపతులు శ్రీవారి అన్నదానానికి రూ 1,01,116 విరాళముగా ఆలయ అర్చకులకు అందజేశారు. విరాళ దాతలకు దేవస్థానం తరపున శేషవస్త్రములు, ప్రసాదములు అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు.కార్యక్రమంలో ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, ప్రధాన అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# ప్రజలకు మేలు చేసే బిల్లులను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజం

**బిల్లును వ్యతిరేకించి మహిళలు చట్టసభల్లోకి రాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 18**

మహిళా లకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్ , ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని, ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు.. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఏప్పుడు కూడా సహకరించిన పాపన పోలేదన్నారు. కాంగ్రెస్ మొదటినుంచి మహిళా వ్యతిరేకే అన్నారు. విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గతమైందన్నారు. నారీశక్తికి పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యులు చేయాలన్న ప్రధాని మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి మహిళా వ్యతిరేకత వైఖరిని బహిర్గతం చేసుకున్నయన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను బాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. చారిత్రక బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండియా కూటమి లు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికీ క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ , ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో ముసలి కన్నీరు కారుస్తున్నారని , అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరూ గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. తులం బంగారం, ప్రతినెల 2500, కళాశాల విద్యార్థినిలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి కందుకల సర్పంచ్ ముప్పుమహేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావులవేణు జిల్లాకార్యవర్గసభ్యులు గంగిశెట్టిప్రభాకర్ పట్టణ కౌన్సిలర్లు పంజాలమనోజ్ కొండప్రశాంతిమురళి కొలుగూరి సుమలతసుమన్ తూర్పాటి లక్ష్మీదుర్గ పైళ్లవెంకట్రెడ్డి గంగిశెట్టిరాజు యాంసానిశశిధర్ కందుగుల సర్పంచ్ ముప్పుమహేష్, రావుల పున్నంచందర్, ధర్మరాజు పల్లి ఉపసర్పంచ్ ఆవుల రాజ్ కుమార్, నరాల రాజశేఖర్ తిప్పబతిని రాజు యాళ్ల సంజీవరెడ్డి సబ్బని రమేష్ గంటసంపత్ కొల్లిపాకశ్రీనివాస్ కొలిపాక వెంకటేష్ కొలుగూరిఅనిల్ ఎర్రశ్రీధర్ కుతాడి కుమారస్వామి గోవిందుల భాస్కర్ గోట్టే రవీందర్ సబ్బనిమాధవి కుసుమసమ్మయ్య మొలుగూరిఅపర్ణ నగేష్ బెజ్జంకి రాజేందర్ మొలుగూరిరాజు క్యాసవెంకటేష్ నీలంరవీందర్ పురాణంశ్రీనివాస్ బండారు లావణ్య, బైరెడ్డి సంపత్ రెడ్డి ,పోచంపల్లి సహదేవ్, గాజే ఓదెలు, మెడవేని కుమార్,అనిల్, రఘుపతిరెడ్డి,కిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ , సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ ర్యాలీ నిర్వహణ

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**




**నిజామాబాదు, ఏప్రిల్ 18 (మీడియా టుడే ప్రతినిధి):** నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ , నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ ర్యాలీ ఉదయం డి ఎస్ఏ గ్రౌండ్ నుండి పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించారు.లీగ్ ర్యాలీ కార్యక్రమానికి నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణమని , నిజామాబాద్ జిల్లా నుండి ఎంతోమంది క్రీడాకారులని దేశానికి అందించినటువంటి ఘనత జిల్లాకు ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం అని , ఈ ప్రీమియర్ లీగ్ లో క్రికెట్, వాలీబాల్ , కబడ్డీ , బాస్కెట్ బాల్, యోగా మొదలగునటువంటి క్రీడలు నిర్వహిస్తున్నారని , ఇందులో అన్ని మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు ఈ క్రీడలలో గెలుపొందినటువంటి వారికి ప్రైజ్ మనీ కూడా డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు. యువతను సన్మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో యువతను ప్రోత్సహించే విధముగా ఈ యొక్క సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నరని , కోవిడ్ సమయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది చనిపోయారని , రోడ్డు ప్రమాదాల వలన నిజామాబాద్ జిల్లాలో 2025 సంవత్సరంలో 300 మంది మరణించారని ప్రధానముగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని పాటించకపోవడం వలన ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గమనించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారు క్షేమంగా తమ గమ్యానికి చేరుకుంటున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు యువత డ్రగ్స్ , సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ప్రతి ఒక్కరితో సే నో టు డ్రగ్స్ , సే ఎస్ టూ స్పోర్ట్స్ అనే నినాదం చేయించడం జరిగింది. యువత మీదనే దేశ భవిష్యత్తు ఆధారాలు ఉంటుందని యువత సన్మార్గంలో నడిచినప్పుడే అది సాధ్యమవుతుందని అందుకే ఈ యొక్క సమ్మర్ క్యాంపు ద్వారా ఈ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. అనంతరం కాగడా తో క్రీడా ర్యాలీని ప్రారంభించి, ఇట్టి క్రీడా ర్యాలీ పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి కోర్టు చౌరస్తా , మున్సిపల్ కార్యాలయం , ఎన్టీఆర్ చౌరస్తా, పోలీస్ కార్యాలయం , విజయ్ థియేటర్ , రైల్వే కమాన్ , అయ్యప్ప దేవాలయం , మీ–సేవ , పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఎన్ఎస్ సీ చైర్మన్ సాయి చైతన్య , డీసీపీ బస్వా రెడ్డి , జనరల్ సెక్రెటరీ కవిత రెడ్డి , స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ రజనీకాంత్ , ట్రెజరర్ సంతోష్ , వివిధ విభాగాల్లో జాయింట్ సెక్రటరీలు శిరీష్ , పితాని , శివప్రసాద్ , గణేష్ గుప్తా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ , నిజామాబాద్ యువత, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

# రైతు బలోపేతమే దేశ బలం

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎన్. రఘువీరా రెడ్డి -. పరిశ్రమ--రైతు అనుసంధానం అవసరం**

**తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు- షామీర్‌పేట్‌లో గోల్డెన్‌మార్క్ డీలర్స్ మీట్ ఘనంగా**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (ఏప్రిల్ 18):** మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్‌లోని సెలెబ్రిటీ రిసార్ట్‌లో గోల్డెన్‌మార్క్ ఫెర్టికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక డీలర్స్ మీటింగ్ శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నీలకంఠపురం రఘువీర రెడ్డి, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. రఘువీర రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. గోల్డెన్‌మార్క్ ఫెర్టికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవసాయ ఇన్‌పుట్ తయారీ రంగంలో ప్రముఖ సంస్థగా నిలుస్తూ, మైక్రో న్యూట్రియెంట్స్, వాటర్ సొల్యూబుల్ ఫర్టిలైజర్స్, బయోస్టిమ్యులెంట్స్ తయారీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. నాణ్యతతో కూడిన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ విశ్వసనీయ బ్రాండ్‌గా ఎదుగుతోంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నీలకంఠపురం రఘువీర రెడ్డి మాట్లాడుతూ,.. చదువు-- అనుభవాన్ని ఆధారంగా తీసుకుని అదే రంగంలో సంస్థను స్థాపించడం అభినందనీయం అన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన డీలర్లను ఒకే వేదికపై కలపడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఆధునిక సాంకేతికతలను అందిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైతు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,.. పరిశ్రమను స్థాపించడం నుంచి విజయవంతంగా నడపడం వరకు కృషి అవసరమని పేర్కొన్నారు. కేవలం ఐదేళ్లలోనే మూడు రాష్ట్రాల్లో విస్తరించిన గోల్డెన్‌మార్క్ సంస్థ అభినందనీయం అన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడం ముఖ్యమని, డీలర్లు కంపెనీ--రైతుల మధ్య వంతెనగా పనిచేస్తారని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు అలవర్చుకోవాలని సూచించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని పేర్కొన్నారు.చివరగా సంస్థ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ జి.హెచ్. మోహన్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ వెల్మల శివకుమార్, డైరెక్టర్ ఈరన్న, ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్ రోమకర్, కర్ణాటక రాష్ట్ర ఇన్‌చార్జ్ హనుమంత నాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ దేవేంద్ర రావు, అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరిష కృష్ణా రెడ్డి, అకౌంట్స్ అడ్మిన్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వైద్యాధికారి డా. సి. ఉమా గౌరి**

**రెండు క్లినిక్‌ల సీజ్... అక్రమ వైద్య సేవలపై ఉక్కుపాదం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (ఏప్రిల్ 18):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వైద్య రంగంలో జరుగుతున్న ఉల్లంఘనలపై జిల్లా అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. సఫిల్‌గూడ, ఉత్తమ్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పై నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు పలు ఆందోళనకర అంశాలను వెలుగులోకి తీసుకువచ్చాయి.

**పాత కేసులో సీజ్... మళ్లీ అదే యాజమాన్యం:**
అక్రమాలుఇదే కేంద్రం గతంలో "శ్రీ వెంకటేశ్వర స్కిన్, హెయిర్ అండ్ కాస్మెటాలజీ క్లినిక్" పేరిట నమోదు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తూ 2024 సెప్టెంబర్ 2న జరిగిన తనిఖీల్లో చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. 2019 జూలై నుంచి నడుస్తున్న ఈ కేంద్రం తప్పుడు, నకిలీ పత్రాలు సమర్పించినట్లు తేలడంతో అప్పట్లో సీజ్ చేశారు. అయితే అదే యాజమాన్యం "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పేరుతో మళ్లీ రిజిస్ట్రేషన్ పొందినప్పటికీ, ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ డా. సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో నిర్వహించిన తాజా తనిఖీల్లో మరింత తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి.

**అర్హతలు లేకుండానే ప్రమాదకర వైద్య సేవలు:**
తనిఖీలలో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సుజితకు తగిన వైద్య అర్హతలు లేకపోయినా బోటాక్స్, పి.ఆర్.పి., లేజర్ హెయిర్ రిమూవల్, ఫిల్లర్స్, థ్రెడ్ లిఫ్ట్స్, మెసోథెరపీ వంటి సున్నితమైన వైద్య ప్రక్రియలను అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఇవి ప్రజల ఆరోగ్యానికి ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగించే సేవలని అధికారులు స్పష్టం చేశారు. పేషెంట్ల నుంచి ఒక్కో సిట్టింగ్‌కు రూ. 18,000 వరకు వసూలు చేస్తూ, ప్యాకేజీల రూపంలో పెద్ద మొత్తాలను ముందుగానే వసూలు చేస్తున్నట్లు బాధితులు తెలిపారు. ఇది వైద్య నైతికతకు విరుద్ధమేకాకుండా ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడమేనని అధికారులు పేర్కొన్నారు.

**మరొక క్లినిక్‌పై కూడా చర్యలు**
అదేవిధంగా, ఏఎస్‌రావు నగర్‌లోని "ట్రైకోవియా హెయిర్, స్కిన్ అండ్ లేజర్ క్లినిక్" పై తనిఖీలలో డా. నాజియా పేరుతో నడుస్తున్న ఈ కేంద్రంలో డా. ప్రణవి (బీడీఎస్) స్కిన్, ఫేస్ సంబంధిత వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. ఆమెకు ఆ సేవలు నిర్వహించడానికి అవసరమైన అర్హతలు లేకపోవడంతో ఆ క్లినిక్‌ను కూడా సీజ్ చేశారు.

**"ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఉపేక్ష లేదు"**
ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి హెచ్చరిస్తూ, కేవలం రిజిస్ట్రేషన్ ఉండటం సరిపోదని, ప్రతి వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే చట్టబద్ధ నిబంధనల ప్రకారం మాత్రమే అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడం సరైనది కాదు

**- బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య**



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, ఏప్రిల్ 18:**
పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి అడ్డుకోవడంపై రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విపక్షాల వైఖరిని ఘాటుగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిన్నటి రోజు దేశ మహిళా చరిత్రలో చీకటి రోజుగా నిలిచింది" అని పేర్కొన్నారు. దశాబ్దాలుగా మహిళలు ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం మహిళలకు చేసిన ద్రోహమని విమర్శించారు. విపక్షాలు మహిళల అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రజాప్రతినిధులపై జవాబుదారీతనం పెరుగుతుందని, అయితే ఇండియా కూటమి తమ కార్యకర్తలు ఎదగడం ఇష్టం లేకనే ఈ బిల్లును అడ్డుకుంటోందని మండిపడ్డారు. తెలంగాణ మహిళలు ఈ ఘటనను గుర్తుంచుకుని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇవ్వాలని కురువ చిన్న మల్లయ్య పిలుపునిచ్చారు. మహిళలు తమ హక్కుల పరిరక్షణ కోసం చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. మహిళల అభివృద్ధికి అడ్డుపడుతున్న పార్టీలకు భవిష్యత్తులో ఎమ్మెల్యే, ఎంపీగా అవకాశం ఇవ్వకుండా నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయండి

**ఏఐటీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య**

**నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాడుదాం**

**ఏఐటీయూసీ జిల్లా లి - ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**




**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య తెలిపారు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం నేడు శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో కే రామస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో చంద్రయ్య పాల్గొని మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడూలను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి చంద్రయ్య పిలుపునిచ్చారు రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని వారందరి తరపున ఏఐటీయూసీ పోరాడాలని ఆయన తెలిపారు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని పర్వతాలు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్ వనంపల్లి జైపాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహారెడ్డి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్రాగిరి సక్రు నాయక్ కే రాజు. బాబురావు ప్రభాకర్ శివయ్య రామచంద్రయ్య. జిల్లా సమితి సభ్యులు కాజా పాషా తదితరులు శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

# చౌడాపూర్‌లో దొంగల బీభత్సం

**- ఓ ఇంట్లో 2.5 తులాల బంగారం,రూ. 14 వేలు చోరీ**

**- సీసీ కెమెరాల వైర్లు కత్తిరించి జిల్లా పరిషత్**

**ప్రభుత్వ పాఠశాలలో డోర్లు,బీరువా,ధ్వంసం**



**కుల్కచర్ల/చౌడాపూర్, మీడియా టుడే , ఏప్రిల్ 18**
చౌడాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి దొంగల బీభత్సం సృష్టించారు. చౌడాపూర్ గ్రామానికి చెందిన నర్సమ్మ భర్త చెన్నయ్య ఇంట్లో 2.5 తులాల బంగారం ,రూ. 14 వేలు చోరీకి గురయ్యాయి. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాల వైర్లు కత్తిరించి డోర్లు,బీరువాలు ధ్వంసం చేశారు. శనివారం ఉదయం బాధితులు,స్థానికులు పలువురు చూసి పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సన్మానం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 18:**



రాయికల్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చెరుకు మహేశ్వర శర్మను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వే జన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలోజాతీయ వాగ్దేవి పురస్కారం అందజేశారు. పురస్కారం అందుకున్న మహేశ్వర శర్మను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మహేశ్వర శర్మకు రాష్ట్ర స్థాయిలో కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకోవడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, అయిత పద్మ, గుండేటి తరంగిణి ఏనుగు రజిత, పుర్రె రమేష్, సంగాత్రి శోభ యం.డి.రాజమహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్‌ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

**అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి**

**చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 18 :**
తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**కల్వకుంట్ల కవిత - రాక్షస పాలన అంతం కావాలి...**

**ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి...**

**ప్రజల అండగా ఎప్పుడు మేముంటాం**




**హైదరాబాద్ ఏప్రిల్ 18 (మీడియా టుడే):**
హరిబోలి డివిజన్ యువ నాయకుడు సోను రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో హరి బోలీ డివిజన్ నాయకులు కృష్ణ సాగర్ పోతరాజు తన అనుచరులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని, ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీన నూతన పార్టీ ఆవిష్కరణ సందర్భంగా గోడ పత్రికను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారుకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్,కళ్యాణ్, మల్లికార్జున, అరుస్,శ్రీకర్ రాజు,ఓంకార్,అనిల్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవంలో ముఖ్య తిథిగా పాల్గొనున్నా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 18**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం రోజున తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు అనంతరం సలార్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు కావున ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు విలేకరులు తదితరులు పాల్గొని విజయవంతం చేయగలరు.

# వ్యాధి నిరోధిక టీకాలాధికారి డాక్టర్ కోటిరత్నం పీహెచ్సీ సందర్శించారు

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 18 )**



ఈ రోజు జిల్లా వ్యాధి నిరోధకగీటీకాల అధికారి డాక్టర్, కోటిరత్నం గరిడేపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు డిఐ ఓ మేడం మాట్లాడుతూ 14 సంవత్సరములు నిండిన వారు 15 సంవత్సరాల లోపు వారు బాలికలు హెచ్‌పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు ఈ వ్యాక్సిన్ వలన గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడుతుందన్నారు ఈ వ్యాక్సిన్ వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు పుట్టిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందించాలని ఆదేశించారు హెచ్ పి వి వ్యాక్సిన్ సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి యందుఉదయం తొమ్మిది 30 నిమిషాలకు వ్యాక్సిన్ వేయించుకునేవారు వారి యొక్క పేరెంట్స్ ను తీసుకొని రావాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ, స్టాఫ్‌నర్స్‌యశోద,ఎల్టి సురేష్,రేణుక ,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103